



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 18 | మంగళవారం 26 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 18 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 25 TUESDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00


# ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్

- ⇨ మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- ⇨ తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- ⇨ మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- ⇨ సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- ⇨ విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- ⇨ రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక

అమరావతి: రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం,



విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది.

కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## ట్రంప్ 50శాతం టారిఫ్‌లకు ఒక రోజు ముందు.. పీఎంఓలో కీలక భేటీ..!



దిల్లీ: రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. దీనికి ఒకరోజు ముందు ఆగస్టు 26న (మంగళవారం) ప్రధానమంత్రి కార్యాలయంలో అత్యున్నత స్థాయి సమావేశం జరగనుంది. టారిఫ్‌ల ) వల్ల భారత ఎగుమతులపై పడే ప్రభావం గురించి ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీకి ప్రధాన కార్యదర్శి ఈ సమావేశానికి నేతృత్వం వహించనున్నారు. గతంలో విధించిన 25 శాతం టారిఫ్‌లు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా.. అదనంగా విధించిన 25శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అత్యున్నత స్థాయి భేటీకి సిద్ధమైంది. ఇప్పటికే వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ.. దేశీయ ఎగుమతిదారులు, ఎగుమతి సమాఖ్య మండలి సభ్యులతో చర్చలు జరుపుతోంది. టారిఫ్‌ల ప్రభావం తీవ్రంగా ఉండే కొన్ని రంగాలకు మద్దతిచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. మరోవైపు, సుంకాల ప్రభావాన్ని తట్టుకునేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్‌ను అందుబాటులోకి తేవాలని ఎగుమతిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై మంగళవారం నాటి సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులకు శుభవార్త చెప్పిన నారా లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వినాయక చవితి, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే మండపాల నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పండుగల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం వెల్లడించారు. వినాయక ఉత్సవ సమితుల నుంచి తన దృష్టికి వచ్చిన వినతి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. ఈ చర్చల ఫలితంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం సంపూర్ణంగా అంగీకరించిందని ఆయన వివరించారు. ఈ ప్రయోజనాన్ని కేవలం వినాయక చవితికే పరిమితం చేయకుండా, రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఏర్పాటు చేసే దుర్గా పందిళ్లకు కూడా వర్తింపజేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ రెండు ప్రధాన పండుగల కోసం ఉచిత విద్యుత్ అందించేందుకు కూటమి ప్రభుత్వం రూ. 25 కోట్లు వెచ్చించనుందని ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుందని లోకేశ్ పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఉత్సవ కమిటీలకు ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది.

## రఘురామకృష్ణంరాజుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట


అమరావతి: ఉండి టీడీపీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కానిస్టేబుల్ పై దాడి కేసుకు సంబంధించి దాఖలైన ఎఫ్ఐఆర్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసును ముందుకు తీసుకెళ్లడం తనకు ఇష్టం లేదని స్వయంగా సదరు కానిస్టేబుల్ ఫరూక్ బాషా అఫిడవిట్ దాఖలు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణ సందర్భంగా, కానిస్టేబుల్ ఫరూక్ బాషా తరపు న్యాయవాది కీలక వాదనలు వినిపించారు. బాషా పనిచేస్తున్న ప్రాంతానికి, హైదరాబాద్‌కు దాదాపు 400 కిలోమీటర్ల దూరం ఉందని, ఈ కారణంగా కేసును కొనసాగించడం కష్టంగా ఉందని కోర్టుకు తెలిపారు. దీనిపై గత విచారణలో స్పందించిన ధర్మాసనం, ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని బాషాను ఆదేశించింది. ఆ ఆదేశాల మేరకు బాషా అఫిడవిట్ సమర్పించడంతో, దానిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రఘురామపై ఉన్న ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2022లో హైదరాబాద్‌లోని రఘురామకృష్ణంరాజు నివాసం వద్ద ఈ వివాదం మొదలైంది. ఆయన ఇంటి వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో, రఘురామ సిబ్బంది అతడిని పట్టుకుని



పోలీసులకు అప్పగించారు. విచారణలో ఆ వ్యక్తి కానిస్టేబుల్ ఫరూక్ బాషా అని తేలింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం తనపై నిఘా పెట్టేందుకే ఆయన్ను పంపిందని ఆరోపిస్తూ రఘురామ, ఆయన కుమారుడు భరత్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, ఆ ఫిర్యాదుపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. కానీ, కానిస్టేబుల్ బాషా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రఘురామ, ఆయన సిబ్బందిపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రఘురామ మొదట హైకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ ఆయనకు చుక్కెదురు కావడంతో, చివరకు సుప్రీం కోర్టును ఆశ్రయించగా, ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

## డీఎస్సీ అభ్యర్థులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కీలక సూచన

అమరావతి: డీఎస్సీ ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు చెప్పుడు మాటలు విని ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతోందని, ఈ సమయంలో కొందరు కావాలనే గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీ నేతలు, వారికి సంబంధించిన మీడియా సంస్థలు 'ఎడిట్ ఆప్షన్' పేరుతో అభ్యర్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని భూమిరెడ్డి విమర్శించారు. దరఖాస్తు సమయంలోనే ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ వంటి పోస్టుల ప్రాధాన్యతలను ఎంచుకునే అవకాశం కల్పించామని, ఈ విషయం నోటిఫికేషన్‌లోనే



స్పష్టంగా ఉందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా ఎలాంటి ఆప్షన్లు ఇచ్చేది లేదని, ఈ విషయంలో ఎవరూ అయోమయానికి గురికావద్దని సూచించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేశారని, ఇచ్చిన మాట ప్రకారం 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు.

మరో 15 రోజుల్లో అభ్యర్థులకు నియామక పత్రాలు అందించి, వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ ప్రక్రియను అడ్డుకునేందుకే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం 23 వేల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని భూమిరెడ్డి విమర్శించారు. "అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు" అన్నట్లుగా, వారు ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఇప్పుడు ఇస్తుంటే అడ్డుపడుతున్నారని ఆయన అన్నారు. ఈ డీఎస్సీ కోసం ప్రభుత్వం గరిష్ఠ వయోపరిమితిని కూడా సడలించి ఎంతో మందికి అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి పుకార్లను నమ్మకుండా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో పాల్గొని, రాష్ట్ర విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## ఆ విషయంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు: నిమ్మల రామానాయుడు



అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అబద్ధాలు చెప్పడంలో దిట్ట అని, ఆయనకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అంటూ అంబటి విసిరిన సవాల్‌పై ఆయన ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండా చేతులెత్తేసిన వ్యక్తి ఇప్పుడు చర్చకు పిలవడం సిగ్గుచేటని విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. "జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసినప్పటికీ అంబటికి పోలవరం ప్రాజెక్టుపై కనీస అవగాహన కూడా లేదు. మా పార్టీలోని సాధారణ కార్యకర్తలకు ఉన్న పరిజ్ఞానం కూడా ఆయనకు కొరవడింది" అని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని నిమ్మల రామానాయుడు ఆరోపించారు. "ఆనాడు వారు చేసిన పాపం వల్ల ఈరోజు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఈ నష్టానికి వారే పూర్తి బాధ్యత వహించాలి" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే వైసీపీ నేతలు నిరాధారమైన సవాళ్లు విసురుతున్నారని ఆయన విమర్శించారు.

# అర్హత గల దివ్యాంగులెవ్వరు పెన్షన్ విషయంలో అధైర్యపడవద్దు

-జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి
-నిజమైన లబ్ధిదారులకు మాత్రమే
-శాతంపై మరియు దివ్యాంగుల స్థితి పై పునః పరిశీలన చేపట్టడమైనది
-అర్హులకు మాత్రమే పెన్షన్ పింఛన్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 : దివ్యాంగుల పెన్షన్ విషయంలో అర్హత గల లబ్ధిదారులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సోమవారం, స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా వికలాంగుల పెన్షన్ పై దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగుల పింఛన్లను నిజమైన లబ్ధిదారులు కాకుండా అర్హత లేని వారు కూడా పొందుతున్నారనే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సర్టిఫికెట్లలోని శాతంపై మరియు దివ్యాంగుల స్థితి పై పునః పరిశీలన చేపట్టడమైనదని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో దివ్యాంగులకు పింఛను నిలుపుదల చేయకుండా నిరంతరంగా అందజేయడం జరుగుతుందని, సర్టిఫికెట్ల పునఃపరిశీలనకు ఒక తేదీని కేటాయించి, ఆ తేదీని దివ్యాంగులకు తెలియజేస్తారని ఆయన తెలిపారు. కేటాయించిన తేదీలలో పునః పరిశీలన కేంద్రాలకు వెళ్లి డాక్టర్లచే పరీక్ష చేయించుకోవాలని, పునః పరిశీలనలో అర్హులకు మాత్రమే పెన్షన్ అందజేయడం జరుగుతుందని, అర్హత లేని వారికి పెన్షన్ నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పీ.జీ.ఆర్.ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

- నేడు పీ.జీ.ఆర్.ఎస్ కు 190 వినతులు అందాయి
- ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వాటిని జెసిబి లతో కూల్చివేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 : ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 190 వినతులు అందాయని, పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వాటిని జెసిబి లతో కూల్చివేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల,డి ఎల్ డి వో కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. స్వామిత్వ సర్వే పురోగతిపై ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. ప్రతిరోజు స్వామిత్వ సర్వేపై సమీక్ష నిర్వహిస్తానని, అందుకు అధికారులందరూ నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో నీడ్ బేస్డ్ సర్వేను వంద శాతం పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. తల్లికి వందనం పథకంలో ఈకేవైసీ పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్య తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలో, మండలాలలో, పట్టణాలలో అధిక సంతానంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించి ఆడవారికి మరియు మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొనుటకు ప్రోత్సహించి, ఆపరేషన్లు చేసిన డాక్టర్లకు, ఏఎన్ఎం లకు ప్రోత్సాహక నగదు చెక్కులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, డి ఎల్ డి వో లు పాల్గొన్నారు.



# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి

## సమస్యలు వెల్లబుచ్చుకున్న 58 మంది అర్జీ దారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 25 : అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 58 మంది అర్జీలను అందజేసినారు. ఈ



కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిరంతరాయంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు కృషి చేస్తున్నాం



పాలకొల్లు: ఆగస్టు 25 :రాష్ట్రంలో నిరంతరాయంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా నేడు స్మార్ట్ రైస్ కార్డ్స్ పంపిణీ చేపట్టడం జరిగిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.సోమవారం పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా పాల్గొని, స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రజలందరూ చూస్తూనే ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన సుమారు 15 లక్షల కోట్ల అప్పులను తీర్చే లక్ష్యంగా కృషి చేస్తూనే, అప్పులకు వడ్డీలను కూడా కడుతూ ఉండటంతో ఆర్థిక పరిస్థితి సహకరించకపోయిన, మంచి పరిపాలన దక్షత కలిగిన మన ముఖ్యమంత్రి అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సామాజిక పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు పెంచి అందించడంతోపాటు, మంచానికే పరిమితమైన వారికి రూ.10 వేలు, రూ.15 వేలు పెన్షన్లను అందించడం మన ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లను అందించడం లేదన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలు బాగా చదువుకుని ఉద్యోగం రావాలని కోరుకుంటారని, మెగా డీఎస్సీ పేరిట 16,350 టీచర్ల పోస్టులను భర్తీ చేసుకోవడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో తక్కువ రేటుకే అల్పాహారం, భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుచున్నదన్నారు. రైతాంగానికిగానికి సంవత్సరానికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రూ.7 వేలు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలు బాగా చదువుకుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కుటుంబంలో ఎంత పంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లికి వందనం పేరిట జమ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని



ప్రారంభించకోవడం జరిగిందన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు అందజేశామని, అలాగే చేనేత కార్మికులకు జీఎస్టీ తగ్గించడం, పవర్ సబ్సిడీ, మగ్గం ఉన్నవారికి రూ.25 వేలు అందజేయడానికి క్యాబినెట్లో ఆమోదించడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ముందుకు తీసుకెళు తూనే, మన ఉప ముఖ్యమంత్రి పల్లె పండగ పేరిట ప్రతి గ్రామంలోనూ వాడవాడల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో గుంటలు లేని రహదారుల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, రైల్వే జోన్ ను సాధించుకున్నామన్నారు. 2019 - 24 మధ్య పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగకపోగా, రూ.900 కోట్ల వ్యయంతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించుకునే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేమని నాడు వాళ్లు వ్యాఖ్యానించడం జరిగిందన్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో నిరంతరాయంగా మన ముఖ్యమంత్రి కృషి చేస్తున్నరన్నారు. నేడు స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషన్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, వారు కూడా లబ్ధిదారులకు గౌరవ, మర్యాదలతో రేషన్ సక్రమంగా అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నేటి నుండి క్యూఆర్ కోడ్ ఆధారిత 5 లక్షల 51 వేల స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ పంపిణీని మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే లక్ష్యంగా పాత కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రైస్ కార్డులను అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని కార్డుదారులందరికీ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికి వెళ్లి



అందజేయడానికి నాలుగు దశల్లో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగష్టు 25 నుండి 31 వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందని, సచివాలయ సిబ్బంది పంపిణీ చేయగా మిగిలిన కార్డులను సెప్టెంబర్ 1 నుండి 15 వరకు రేషన్ షాప్ డీలర్ ద్వారా రేషన్ షాప్ వద్దకు వచ్చిన కార్డుదారులకు %వూశీ% డివైస్ ద్వారా డీలర్ అందజేస్తారన్నారు. సెప్టెంబర్ 16 నుండి 20 వరకు ఇంకా మిగిలిన కార్డులను మళ్ళీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కార్డుదారుల ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికీ కార్డులు తీసుకోకపోతే వాటిని సెప్టెంబర్ 21 తేదీన తగిన కారణాలతో తహ సీల్దార్ కార్యాలయంలో అందజేస్తారని, కార్డుదారులు అక్కడ నుండి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, డి.ఎస్.ఓ ఎన్.సరోజ, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, ఎ ఎస్ ఓ రవి శంకర్, స్థానిక నాయకులు రోజా రమణి, బోనం చిన్న బాబు, శ్రావణ కుమార్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గొడ్డటి పాలెం గ్రామంలో దోమల నివారణ చర్యలు



కాకినాడ రూరల్ ఆగస్టు 25 : కాకినాడ రూరల్ నియోజ కవర్గం కరప మండలం గొడ్డటి పాలెం పంచాయితీ లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గారి ఆదేశా నుసారం మౌలిక సదుపాయాలు లో భాగంగా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకకుండా దోమల నివారణకు ముందస్తుగా దోమల మందును పిచ్చిగారి చేయించడం జరిగింది. గొడ్డంటి పాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు దగ్గరుండి దోమల నివారణ చర్యలను మరియు వాటర్ ట్యాంక్ దగ్గర వాల్స్ రిపేర్ చేయించడం జరిగింది, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, త్రిపుర శంకర్, మెడికల్ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...




కాకినాడ ఆగస్టు 25 : పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి మీద ఉందని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జల కాలుష్యం నివారణ కొరకు ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు మట్టి వినాయక ప్రతిమలను, వినాయక వ్రత కథ పుస్తకాన్ని పంపిణీ చేశారు. ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు :సిమకుర్తి సురేఖ మాట్లాడుతూ సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా అందరూ తీసుకోవాలని అన్నారు. న్యాయవాదులంతా మట్టి గణపతిని పూజించి అందరికీ ఆదర్శంగా నిలవాలి అన్నారు. గత మూడేళ్ల నుంచి బార్ అసోసియేషన్ న్యాయవాదులకి మట్టి వినాయక ప్రతిమలను అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదుల ఉత్సాహంగా పాల్గొని అందరికీ వినాయక ప్రతిమలను అందజేశారు. కార్యదర్శి చెక్కపల్లి చంటి, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నరహరిశెట్టి రవికృష్ణ, కమిటీ సభ్యులతోపాటు ధరిత్రి రక్షిత సమితిసెక్రటరీ :కొమిరిశెట్టి నరసింగ రావు ట్రెజరర్ :సిమకుర్తి మురళీకృష్ణ సభ్యులు :కృష్ణకుమార్ (బాబీ ), మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాల్లో "శ్యామ్"విద్యార్థులు ప్రతిభ




కాకినాడ ఆగస్టు 25 : ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇప్పటి వరకు పోలీసు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్న శ్యామ్ తొలిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా గల డీఎస్సీ అభ్యర్థులకు కూడా శిక్షణ ఇవ్వగా తొలి ప్రయత్నం లోనే రాష్ట్ర,జిల్లా ర్యాంకులు సాధించి అద్భుత ప్రతిభ చాటారు.ఆరు మంది అభ్యర్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించారని శ్యామ్ అధినేత గుంటూరి శ్యామ్ వెల్లడించారు. అలాగే స్కూలు అసిస్టెంట్(సోషల్) విభాగంలో పదిమంది ఆయా జిల్లాల్లో ఫస్ట్ ర్యాంకు,ఎస్జీటీ విభాగంలో 9మంది ఆయా జిల్లాల మొదటి ర్యాంకులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన ఘనంగా సన్మానించారు.విశేష కృషి చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులు సుమారు 260మందికి గాను 63మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించమే కాకుండా ఎస్సి ఎస్టీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించారని తెలిపారు.

# విలీన గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

## 240 కోట్లు ప్రత్యేక గ్రాంట్ గా ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి: సిపిఎం పార్టీ కలెక్టర్ కు వినతి పత్రం

కాకినాడ ఆగస్టు 25 : కాకినాడ రూరల్ ప్రాంతాలైన ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి, వలసపాకల వాకలపూడి, రమణయ్యపేట పంచాయతీల్లో 14 సంవత్సరాలుగా పాలకవర్గాలు లేవు ప్రజల మౌలిక అవసరాలు తీర్చడానికి నిధులూ లేవు. గత జగన్ ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం రూరల్ లో రెండు లక్షల మంది ప్రజల్ని గాలికి వదిలేశారని సిపిఎం కాకినాడ రూరల్ కార్యదర్శి తిరుమల శెట్టి నాగేశ్వరరావు విమర్శించారు. సిపిఎం ప్రతినిధి వర్గం చింతపల్లి అజయ్ కుమార్, తొట్టిపూడి రాజాలు కలెక్టర్ ను కలిసి ఈపంచాయతీల ఆర్థిక పరిస్థితిని వారు వివరించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలవుతున్న ఈ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక గ్రాంట్ గా 240 కోట్లు రూపాయలు కేటాయించి ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని వారు కోరారు. మిగిలిన పంచాయతీలకు కేంద్రం నుండి విడుదలైన 15వ సంఘం ఆర్థిక సంఘం నిధులు రెండో విడతలో రావలసినవి 30 కోట్ల రూపాయలను ఆయా పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జమ చేయాలని వారు కోరారు. రూరల్ లో వివిధ పంచాయతీల్లో కార్మికులకు రెండు, మూడు నెలలగా బకాయిలు ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామపంచాయతీలకు సంక్రమించిన 29 అంశాలు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా స్థానిక సంస్థలకు బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని కలెక్టర్ తెలియజేశారని సి పి యం నాయకులు తిరుమల శెట్టి నాగేశ్వరరావు తెలియజేశారు.



# రజకులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## హామీల అమలుకై కలెక్టరేట్ ఎదుట ధర్నా



కాకినాడ,ఆగస్టు 25 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు టీడీపీ, జనసేన, భాజపా కూటమి పార్టీలు రజకులకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని కోరుతూ సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తరతరాలుగా వెనుకబడి ఉన్న రజక వృత్తిదా రులకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను, డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడుతూ ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివించినా సరైన ఉద్యోగ అవకాశాలు లేవన్నారు. అందువల్ల ఆసుపత్రి, రైల్వే, ఆర్టీసీ, పోలీసు శాఖలలో రజకులకు కేటాయించిన పోస్టులను వారికే ఇవ్వాలని డిమాండు చేశారు. అలాగే వృత్తి ద్వారా 50 ఏళ్లకే అనారోగ్యానికి గురై బాధపడుతున్నామని ఆ వృత్తిదారులకు పింఛను సదుపాయం కల్పించాలన్నారు. పిఠాపురం అగ్రహారంలో ఉన్న ధోబి ఘాట్లో తరతరాలుగా వృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్నామని అది శిథిలావస్థకు చేరిందని తక్షణమే మరమ్మత్తులు నిమిత్తం నిధులు కేటాయించాలని రాజు డిమాండ్ చేశారు. రజక వృత్తి చెరువులపై హక్కు,ఆదరణ ద్వారా అధునాతన పరికరాలు ఇస్తామని వాగ్దానం చేసి హామీలు అమలు పరచకుండా కాలయాపన కూటమి ప్రభుత్వం చేస్తుందని కోనేటి అన్నారు. రజకులకు ఇచ్చిన హామీలలో 250 యూనిట్లు ఉచిత కరెంటు, రజకులకు శాశ్వత నివాస ధ్రువ పత్రాలు, వృత్తిదారులకు ఐదు లక్షల రుణం ఇచ్చి దానిపై 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోనేటి రాజు డిమాండు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార విభాగంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారులు సిహెచ్ శ్రీనివాస,కొడమంచిలి అప్పన్న, దమరసింగు దుర్గ సామంతకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26 వివేకానంద ఐటీఐ వద్ద జాబ్ మేళా




రాజమహేంద్రవరం ఆగస్టు 25 : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా లోని నిరుద్యోగు లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం లోని వివేకానంద ఐటీఐ ప్రాంగణంలో ఈ నెల 26వ తేదీన "మెగా జాబ్ మేళ" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి వి గణేష్ మురాళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పది ప్రముఖ కంపెనీలుహాజరుకానున్నాయని ఆయన తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి 10వ తరగతి, ఐటీఐ, మరియు డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన తెలియ చేశారు. ఆగస్టు 26 మంగళవారం రోజున నిర్వహించే " జాబ్ మేళా" కు హాజరయ్యే అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ నందు తమ పూర్తి వివరాలతో పేరు నమోదు చేసుకోవాలన్నారు.రిజిస్టర్ చేసుకున్న సదరు అభ్యర్థులు" జాబ్ మేళా" కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 26వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ధావలేశ్వరం స్థానికి వివేకానంద ఐటీఐ వద్దకు రావాలని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, మరియు జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి మురాళి తెలిపారు. మరిన్ని వివరాలకు 9988853335 నంబర్ల ను ఆఫీస్ పని వేళలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.00 వరకు సంప్రదించాలని కోరారు.

# క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

కాకినాడఆగస్టు 25 : కాకినాడ జిల్లా కచేరిపేట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు, నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యపార్టీ కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు. కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం అభివృద్ధి దిశగా పార్టీ తలపెట్టిన కార్యక్రమాలు, జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పై పార్టీ నాయకులతో వివరంగా చర్చించారు. జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు ఎంపికపై ప్రతిపాదనలను మంత్రి అచ్చెన్నాయుడు స్వీకరించారు. ఆయా కమిటీల ఎంపికపై క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి అందరూ ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ స్థాయి




కార్యకలాపాలలో క్రమబద్ధత, సమన్వయం అవసరమని, కొత్తగా నియమించబడిన మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలం గ్రామాల నుండి పార్లమెంట్ స్థాయికి మరింత విస్తరించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా పార్లమెంట్ స్థాయి నాయకత్వం బలపడుతుందని, కార్యకర్తలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టసాధ్యమైన పోరాటం ద్వారానే పార్టీ విజయాలు సాధిస్తుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకుల వివరాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. కమిటీల నియామకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రతిపాదనలను పార్లమెంట్ పరిశీలకులు అధ్యయనం చేసి అధిష్టానానికి నివేదిస్తామన్నారు. అనంతరం కమిటీల ఏర్పాటులో ఎవరికి స్థానం కల్పించాలనే విషయంలో పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పార్టీ కోసం క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసే నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు , టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారని అన్నారు. కార్యకర్తే అధినేత అని భావిస్తూ, కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే ఏకైక పార్టీ తెలుగుదేశం అని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# కాకినాడ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ




ప్రత్తిపాడు ఆగస్టు 25 : సోమవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖమాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కాకినాడ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా

# ఏపీలో మందుబాబులకు బ్యాడ్‌న్యూస్.. నో చెప్పిన చంద్రబాబు, ఇప్పట్లో లేనట్లే

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులకు చేదు వార్త! కొత్త మద్యం బ్రాండ్లకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. పాత బ్రాండ్ల పేర్లతోనే కొత్త బ్రాండ్లు వస్తున్నాయని, ఇది గతంలో జరిగిన స్కామ్‌లకు దారితీస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు భావించారు. ప్రస్తుతం ఉన్న బ్రాండ్ల ధరల సవరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశం ఉంది. మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి! ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులకు ఓ అలర్ట్.. రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్ల ప్రవేశానికి బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలోకి కొత్త బ్రాండ్లు అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తిరస్కరించారు. ప్రస్తుతం ఉన్న మద్యం బ్రాండ్లతో పాటు కొత్త బ్రాండ్లకు అనుమతి ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ అనుకుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించింది.. అయితే ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. కొత్త బ్రాండ్లు అవసరం లేదని సీఎం తేల్చి చెప్పినట్లు సమాచారం.కొత్తగా ప్రతిపాదించిన బ్రాండ్లలో చాలా వరకు సిమిలర్ సౌండింగ్ బ్రాండ్లే (పాత బ్రాండ్ల పేర్లులాంటివే) ఉన్నాయని భావించారట. ఉన్న బ్రాండ్ల పేర్లకు చిన్న మార్పులు చేసి కొత్త పేరుతో తెస్తున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారట. అయితే స్వల్ప మార్పులతో వచ్చిన వాటిని కూడా కొత్త బ్రాండ్లుగానే లెక్కిస్తారట.. వాటికి కొత్త ధరలు నిర్ణయిస్తారట. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం స్కాంలో సిమిలర్ సౌండింగ్ బ్రాండ్లు ముఖ్య పాత్ర పోషించాయి. అందుకే ఈసారి ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. అందుకే కొత్త బ్రాండ్లు అవసరం లేదని చంద్రబాబు చెప్పారట.. దీంతో ఎక్సైజ్ శాఖ వెనక్కి తగ్గింది.గత ప్రభుత్వ హయాంలో మద్యం బ్రాండ్ల ధరల్లో అవకతవకలు జరిగాయని సిట్ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది.. పలువుర్ని అరెస్ట్ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఓ కంపెనీ విస్కీని సరఫరా చేసేది. ఒక్కో కేసుకి ప్రభుత్వం రూ.696 చెల్లించేది.. అయితే అదే కంపెనీ, అదే నాణ్యతతో మరో విస్కీ పేరుతో కొత్త బ్రాండ్‌ను తీసుకొచ్చింది. దీని ధరను రూ.1,759గా నిర్ణయించారు. దీని వల్ల ప్రభుత్వానికి ఒక్కో కేసుపై రూ.1,063 నష్టం వాటిల్లి.. ఈ డబ్బు కమీషన్ల రూపంలోకి మళ్లిందని సిట్ పేర్కొందట. ఇప్పుడు అలాంటి బ్రాండ్లకే మళ్ళీ అనుమతిస్తే, అదే తప్పు చేసినట్టు అవుతుందని అంటున్నారు ఈసారి అవే కంపెనీలు కొత్త పేర్లతో నాణ్యత తగ్గించి అమ్మకాలు పెంచుకోవాలని చూస్తున్నాయి. సిమిలర్ బ్రాండ్లకు అనుమతిస్తే మళ్లీ మోసపోయే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయట.ప్రస్తుతం ఉన్న బ్రాండ్ల ధరల సవరణ టెండర్ల అంశం కేబినెట్ ముందుకు వచ్చింది. టెండర్ కమిటీ సిఫారసుల మేరకు ధరలను సవరిస్తారు. ప్రభుత్వం మారిన తర్వాత 40 బ్రాండ్లు ధరలు తగ్గించాయి. ఇంకా తగ్గిస్తే ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం పడుతుంది. కంపెనీలు ధర తగ్గిస్తే, పన్నుల రూపంలో ఆదాయం తగ్గుతుంది. దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.. దీనిపై త్వరలో ఆదేశాలు రానున్నాయి. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం కొత్త మద్యం బ్రాండ్ల అంశాన్ని ప్రస్తుతానికి పక్కన పెట్టింది.

# నిరుద్యోగులకు తీపి కబురు..

## తెలంగాణలో కొత్త ఉద్యోగాల భర్తీ, సర్కార్ కసరత్తు




హైదరాబాద్: తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఖాళీల గుర్తింపు, ఉద్యోగాల హేతుబద్ధీకరణపై ఒక ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోంది. శాఖల వారీగా అవసరమైన ఉద్యోగాలు, నూతన పోస్టుల సృష్టిపై నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించనుంది.%తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు అవసరం, ఎక్కడ ఖాళీలు ఉన్నాయి, మరియు ఏ పోస్టులు సృష్టించాలి అనే విషయాలను గుర్తించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ముమ్మరంగా పనిచేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలు, అన్ని ప్రభుత్వ శాఖలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.తెలంగాణ మాజీ సీఎస్, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ ఇప్పటికే వ్యవసాయం, పశుసంవర్ధకం, అటవీ, బీసీ సంక్షేమ శాఖల్లో అధ్యయనం పూర్తి చేసింది. ఆర్థిక శాఖ నుంచి అందిన వివరాల ఆధారంగా ప్రతి శాఖలోని ఉద్యోగుల సంఖ్య, ఖాళీల వివరాలను కమిటీ విశ్లేషిస్తోంది.ఈ కమిటీ కేవలం ఖాళీలను గుర్తించడమే కాకుండా ఉద్యోగాల హేతుబద్ధీకరణపైనా దృష్టి పెడుతోంది. కొన్ని శాఖల్లో అవసరానికి మించి ఉద్యోగులు ఉండటం, మరికొన్ని శాఖల్లో పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండటం వంటి సమస్యలను కమిటీ పరిశీలిస్తోంది. గతంలో రాజకీయ ఒత్తిళ్ల వల్ల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమితులైన పెద్ద సంఖ్యలో ఉన్న ఉద్యోగులను అక్కడే కొనసాగించాలా లేక ఇతర అవసరమైన శాఖలకు మార్చాలా అనే అంశంపై కూడా ఈ కమిటీ నివేదిక ఇవ్వనుంది.మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా పాత తరం ఉద్యోగాల అవసరంపై కూడా కమిటీ చర్చిస్తోంది. కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో కొన్ని శాఖల్లో పనులు తగ్గాయి. అలాంటి సందర్భాల్లో పాత ఉద్యోగాలను కొనసాగించకుండా, అవసరమైన కొత్త క్యాడర్‌లోకి మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఉదాహరణకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో ఐదు దశాబ్దాల క్రితం డీజిల్ మెకానిక్ కోర్సుల కోసం నియమించిన అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులను ఇప్పుడు భర్తీ చేయడం అవసరమా? లేదా విద్యుత్ వాహనాల టెక్నాలజీకి అనుగుణంగా కొత్త పోస్టులను సృష్టించాలా? అని కమిటీ ఆలోచిస్తోంది. ఇలా ప్రతి శాఖలోనూ పరిస్థితులను అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం భవిష్యత్తులో కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించనుంది.

# నగరంలో 4 కొత్త పార్కులు, ఈ ప్రాంతాల్లోనే..!

హైదరాబాద్: హైదరాబాద్ నగర ప్రజలకు శుభవార్త. జీహెచ్‌ఎంసీ నగరంలో పచ్చదనం పెంచేందుకు కొత్త పార్కులను నిర్మించనుంది. రూ.30 కోట్ల వ్యయంతో మూడు జోన్లలో 56 ఎకరాల్లో నాలుగు పార్కులు రూపుదిద్దుకోనున్నాయి. పాత పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త వాటిని నిర్మించనున్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ పార్కులు నగరవాసులకు ఆహ్లాదకరమైన ప్రదేశాలుగా మారనున్నాయి.హైదరాబాద్ నగరవాసులకు తీపి కబురు. నగరంలో పచ్చదనం, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ మరో కీలక అడుగు వేసింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు జోన్లలో కొత్తగా నాలుగు పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిని శేరిలింగంపల్లి, సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్లలో నిర్మించనున్నారు. మొత్తం 56 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 30 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు.ఈ పార్కుల కోసం ఖాళీ ప్రదేశాలతో పాటు చెరువుల చుట్టూ ఉన్న బఫర్ జోన్లను కూడా వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నాలుగు పార్కులను ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేసి, వాటి విజయం ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని పార్కులను ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను సమీకరించడానికి జీహెచ్‌ఎంసీ వినూత్నంగా ఆలోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ పథకం కింద కేటాయించే నిధులను ఈ ప్రాజెక్టుకు వినియోగించుకోవాలని కమిషనర్ కర్ణన్ నిర్ణయించారు. ఈ పథకం కింద కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నుంచి రూ. 25 కోట్లు రానుండగా, మిగిలిన రూ. 5 కోట్లు %+నవీజ% తన నిధుల నుంచి భరించనుంది.జూబ్లీహిల్స్ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రెండు చిన్న పార్కులను పెద్దవిగా మార్చనున్నారు. ఒక్కో పార్కును 18 ఎకరాల చొప్పున అభివృద్ధి చేసి, వాటిని పూర్తిగా వినియోగంలోకి తీసుకురానున్నారు. ఒక పార్కుకు రూ. 9 కోట్లు, మరో పార్కుకు రూ. 8.80 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. నల్లగండ్ల వద్ద ఉన్న హుడా లేఅవుట్ కాలనీలో 12 ఎకరాల స్థలంలో కొత్త పార్కును నిర్మించనున్నారు. ఈ పార్కుకు రూ. 7 కోట్ల అంచనా వ్యయం అవుతుందని అధికారులు తెలిపారు. నగరానికి గుండెకాయ లాంటి ఇందిరా పార్కును ఆనుకుని ఉన్న 8 ఎకరాల స్థలంలో మరో పార్కును అభివృద్ధి చేయనున్నారు. దీని కోసం సుమారు రూ. 5.50 కోట్లు ఖర్చు చేయనున్నారు.అర్బన్ బయోడైవర్సిటీ అధికారులు ఈ పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. త్వరలో అంటే వచ్చే నెల చివరి నాటికి ఈ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్లను ఆహ్వానించి నిర్మాణంతో పాటు నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించాలని జీహెచ్‌ఎంసీ యోచిస్తోంది. ఈ కొత్త పార్కులు నగరవాసులకు ఒక చక్కటి వినోద, విశ్రాంతి కేంద్రాలుగా మారనున్నాయి.

# సడన్‌గా ఇంటి డోర్ తీసిన పోలీసులు.. లోపల సీన్ చూసి , గుడి పక్కనే సిగ్గు లేకుండా ఇదేం దరిద్రపు పని

అమరావతి :తూర్పుగోదావరి జిల్లాలో ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టుచప్పుడు కాకుండా కార్యకలాపాలు నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేశారు. కోరుకొండలో జరిగిన ఈ దాడిలో నలుగురు అరెస్ట్ అయ్యారు. రూ.8.40 లక్షల నగదు, మొబైల్స్, టీవీ స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన రాకేష్‌తో సహా ఏడుగురు పరారీలో ఉన్నారు. ఈ బెట్టింగ్ వ్యవహారం వెనుక అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.ఓ ఇల్లు ఉంది.. పోలీసులు సడన్ ఎంట్రీ ఇచ్చారు.. డోర్ బలవంతంగా తీసి లోపలికి వెళ్లారు. అక్కడ జరుగుతున్న సీన్ చూసి అందరూ అవాక్కయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లోనే సెటప్ చేసి.. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం నడిపిస్తున్నట్లు బయటపడింది. కోరుకొండ-కాపవరం రోడ్డులో వేంకటేశ్వరస్వామి గుడి దగ్గర వాసంశెట్టి వీర ప్రసాద్ (వీరబాబు) ఇంట్లో బెట్టింగ్ జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది.వెంటనే పోలీసుల టీమ్ తమ సిబ్బందితో కలిసి వెళ్లారు.. ఆ ఇంటి డోర్‌ను బలవంతంగా తీశారు. లోపల పెద్ద సెటప్ కనిపించడంతో షాకయ్యారు. ఆ ఇంట్లో కోరుకొండ, కాపవరానికి చెందిన వాసంశెట్టి వీర ప్రసాద్‌తో పాటుగా బాల చక్రం.. గుమ్మలదొడ్డికి చెందిన కొడతాల నానాజీ, గోకవరం మండలం అచ్యుతాపురానికి చెందిన నల్లల లక్ష్మీ నరసయ్యలు అడ్డంగా దొరికిపోయారు.. వారిని వెంటనే అరెస్ట్ చేశారు. ఆ ఇంట్లో భారీగా డబ్బులుత దొరికాయి.ఆ ఇంట్లో ఏకంగా రూ.8.40 లక్షల డబ్బులతో పాటుగా 8 మొబైల్స్, టీవీ, బైక్ సీజ్ చేశారు. ఈ నలుగురు నిందితుల్ని ప్రశ్నించగా క్రికెట్ బెట్టింగ్ లైన్ పార్ట్‌నర్‌షిప్ ఉన్నట్లు తేలింది. విశాఖపట్నానికి చెందిన రాకేష్ అనే క్రికెట్ బుకీ సహా మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో వెళ్లిన పోలీసులు ఈ గ్యాంగ్ ఆటకట్టించారు. క్రికెట్ మ్యాచ్‌లు జరిగిన సమయంలో వీరు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఇంట్లోనే అంతా సెట్ చేసుకున్నారు.. పోలీసుల ఎంట్రీతో అడ్డంగా దొరికిపోయారు. ఈ అరెస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు




తెలియాల్సి ఉంది.యువత బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. బెట్టింగ్ కోసం యువత అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతర నిఘా ఉంటుంది అన్నారు. ఏపీలో గతంలో కూడా బెట్టింగ్ గ్యాంగ్‌లు పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన సందర్భాలు ఉన్నాయి.


# ఏపీలో గ్రామాలకు 24 గంటల పాటూ కరెంట్.. అది కూడా త్రీ ఫేజ్, ప్రభుత్వం సరికొత్త ప్లాన్



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాలకు నిరంతరాయంగా త్రీ ఫేజ్ విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ పథకం కింద ఫీడర్ల విభజన చేపట్టింది. దీని ద్వారా విద్యుత్ నష్టాలు తగ్గి, ఏటా రూ.851 కోట్లు ఆదా అవుతాయని అంచనా. వ్యవసాయ కనెక్షన్ల కోసం ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నారు, తద్వారా ఇళ్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఇప్పటికే 417 ఫీడర్ల విభజన పూర్తయింది, మిగిలిన పనులు వేగంగా జరుగుతున్నాయి.%ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలకు ఇకపై నిరంతరాయంగా త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా అందనుంది. దీనికోసం ఆర్డీఎస్-ఎస్ పథకం కింద ఫీడర్ల విభజన, కొత్త ఫీడర్ల ఏర్పాటు పనులను డిస్కంలు చేపట్టాయి. దీనివల్ల సాంకేతిక నష్టాలు తగ్గి, విద్యుత్ కొనుగోలు వ్యయం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు. అంటే, తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్ అందించవచ్చు. ఫీడర్లను విభజించడం వల్ల విద్యుత్ నష్టాలు 9.9% వరకు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. ఇలా చేస్తే ఏటా రూ.851 కోట్లు ఆదా అవుతాయని అధికారులు చెబుతున్నారు. ఒక కిలోమీటర్ ఫీడర్ విభజన, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో యూనిట్‌కు 4 పైసల చొప్పున విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గుతుందని లెక్కగట్టారు. చిన్న మార్పులతో పెద్ద మొత్తంలో డబ్బు ఆదా చేయవచ్చు.వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం మూడు డిస్కంల పరిధిలో ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఓవర్‌లోడ్ ఉన్న ఫీడర్లతో కలిపి మొత్తం 5,783 ఫీడర్లను డిస్కంలు విభజిస్తున్నాయి. దీని కోసం దాదాపు రూ.10 వేల కోట్లు ఈ పనుల కోసం డిస్కంలు ఖర్చు చేస్తున్నాయి. వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ అందించాలనే లక్ష్యంతో డిస్కంలు ఈ చర్యలు తీసుకుంటున్నాయి. ప్రత్యేక ఫీడర్ల ఏర్పాటుతో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుంది. తక్కువ డిమాండ్ ఉన్న సమయంలో వ్యవసాయానికి విద్యుత్ ఇస్తారు. ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు తగ్గిస్తారు. దీనివల్ల విద్యుత్ గ్రిడ్‌పై ఒత్తిడి తగ్గుతుంది.. విద్యుత్ కొనుగోలు ఖర్చు కూడా తగ్గుతుందని డిస్కంలు భావిస్తున్నాయి. వ్యవసాయ కనెక్షన్లు ఉన్న ఫీడర్ల వల్ల ఇళ్లల్లో కరెంటు పోయే సమస్య వస్తోంది. వ్యవసాయ కనెక్షన్లు ఉన్న 4,845 ఫీడర్లను వేరు చేస్తున్నారు. దీనివల్ల గ్రామాల్లోని ఇళ్లకు, చిన్న పరిశ్రమలకు నిరంతరం విద్యుత్ సరఫరా అవుతుంది. త్రీఫేజ్ విద్యుత్ అంతరాయం లేకుండా అందుతుంది.11 కేవీ, 33 కేవీ ఫీడర్లపై ఎక్కువ లోడ్ ఉండటం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వస్తున్నాయి. దీని వల్ల నష్టాలు పెరుగుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి డిస్కంలు ఫీడర్లను విభజిస్తున్నాయి. ఇప్పటికే 417 ఫీడర్ల విభజన పూర్తయింది.. మరో 173 ఫీడర్ల విభజన పనులు జరుగుతున్నాయి. ఇంకా 307 చోట్ల పనులు మొదలు కావాల్సి ఉంది. ఫీడర్ పరిధి తక్కువగా ఉంటే, లోడ్ పెరిగినప్పుడు వెంటనే గుర్తించవచ్చు. అవసరమైన సదుపాయాలు కల్పించవచ్చు. ప్రస్తుతం 938 ఫీడర్లు అధిక లోడ్‌తో ఉన్నాయి. అందుకే వాటిని విభజించాలని నిర్ణయించారు.గత ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ పనులను పట్టించుకోలేదు.. పనులు నెమ్మదిగా సాగాయి. కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఖర్చు తగ్గించాలని చూస్తోంది. అందుకే ఆర్డీఎస్ఎస్ పనులపై దృష్టి పెట్టింది. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులను వేగవంతం చేసింది. ప్రస్తుతం 40-50 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాదిలో మొత్తం పనులు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# కుప్పం ప్రజలకు మరో తీపికబురు.. అనుకున్నది సాధించిన చంద్రబాబు, ఈ నెల 30న ఫిక్స్

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు చేరాయి. హంద్రీ-నీవా కాలువ ద్వారా నీటిని తరలించడంతో రామకుప్పం, శాంతిపురం మండలాల్లోని చెరువులు నిండాయి. ఈ సందర్భంగా తెదేపా నాయకులు జలహారతి ఇచ్చి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీర్చిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. అయితే త్వరలోనే పరమసముద్రం చెరువుకు చంద్రబాబు దంపతులు జలహారతి ఇవ్వనున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ప్రజల కల నెరవేరింది. కృష్ణమ్మ నీళ్లు కుప్పం నియోజకవర్గానికి చేరాయి. రామకుప్పం మండలం కొంగాటం గ్రామానికి శనివారం రాత్రి నీళ్లు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం శాంతిపురం మండలం మఠం పంచాయతీకి నీళ్లు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు జలహారతి ఇచ్చారు. కుప్పం ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీర్చడానికి హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణమ్మ జలాలను తెచ్చినందుకు చంద్రబాబును అభినందించారు. గుండిశెట్టిపల్లె వద్ద జరిగిన కార్యక్రమంలో రైతులు, టీడీపీ



కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కుప్పానికి కృష్ణమ్మ పరుగులు తీయడంపై చంద్రబాబు స్పందించారు.. నాడు అసెంబ్లీ సాక్షిగా కుప్పానికి హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణమ్మ పరుగులు తీస్తుందని చెప్పానని.. ఇప్పుడు చేసి చూపించాను అంటూ గతంలో అసెంబ్లీలో చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను ట్వీట్ చేశారు ఏపీ ముఖ్యమంత్రి.కుప్పం ప్రజలకు తాగు, సాగునీటి సమస్యలు ఉండకూడదని చంద్రబాబు కృష్ణమ్మ జలాలను తెచ్చారన్నారు ఎమ్మెల్సీ శ్రీకాంత్. చంద్రబాబు అపర భగీరథుడు.. గతంలో జగన్ సినిమా సెట్టింగ్ వేసి కృష్ణా జలాలను ఇస్తున్నట్లు నాటకం ఆడారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కుప్పానికి కృష్ణమ్మను తెచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కుప్పంను స్వర్ణ కుప్పంగా మారుస్తామన్నారు. పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలు చేరుతాయని.. ఆ తర్వాత మిగతా 240 చెరువులు కూడా నిండుతాయన్నారు. ఈ నెల 30న చంద్రబాబు దంపతులు పరమసముద్రం చెరువుకు జలహారతి ఇస్తారని.. అక్కడ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.నవంబరు నాటికి కుప్పానికి కృష్ణా నీటిని తరలిస్తామని చంద్రబాబు మాట ఇచ్చారు. కానీ, మూడు నెలల ముందే ఆ హామీని నెరవేర్చారన్నారు. చంద్రబాబు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. దశాబ్దాలుగా నీరు లేని చెరువులు నిండుతాయని.. రైతులు ఆనందంలో ఉన్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలో 554 చెరువులు ఉన్నాయి.. చాలా సంవత్సరాలుగా వర్షాలు లేవు. దీనితో చాలా చెరువుల్లో నీరు లేదు.. భూగర్భ జలాలు తగ్గిపోయాయి. బావులు కూడా ఎండిపోయాయి. గుడుపల్లె మండలంలో 1,300 అడుగుల లోతుకు బావులు వేసినా నీరు దొరకడం లేదు. కర్ణాటక సరిహద్దుల్లో కూడా వర్షాలు తక్కువగా ఉన్నాయి. కరువు వస్తుందేమో అని ప్రజలు భయపడుతున్నారు. ఈ సమయంలో హంద్రీ-నీవా నీటిని తరలించడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. మొత్తం మీద కుప్పానికి కృష్ణా జలాలు రావడంతో రైతులు ఆనందంలో ఉన్నారు.

# ఛీ.. ఛీ.. ఇలా చేశావేంట్రా దుర్మార్గుడా.. మూసీలో 10 కిలోమీటర్లు వెతికినా లభించని స్వాతి శరీర భాగాలు..

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ గర్భిణి హత్య కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. స్వాతిని హత్య చేసిన మహేందర్.. తల, కాళ్లు, చేతులను మూసీలో పడేసినట్లు పోలీసులకు చెప్పాడు. దీంతో మూసీలో 10 కిలోమీటర్ల వరకు వెతికినప్పటికీ.. మృతురాలి శరీర భాగాలు లభించలేదు. వరద ప్రవాహానికి శరీర భాగాలు కొట్టుకుపోయినట్టు అనుమానిస్తున్నారు. మృతురాలి మొండెం ప్రస్తుతం గాంధీ మార్చురీలోనే ఉంది. ఇప్పటికే నిందితుడు మహేందర్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు మేడిపల్లి పోలీసులు.పక్కా ప్లాన్‌తో మర్డర్ చేశాడు మహేందర్. భార్యను చంపేశాక ఆమె బాడీని మాయం చేసేందుకు అత్యంత క్రూరంగా వ్యవహరించాడు మహేందర్. మొండెం మినహా కాళ్లు చేతులు తల ముక్కలుగా నరికి ప్రతాప్‌సింగారం దగ్గర మూసీలో పడేశాడు నిందితుడు. భార్య గురించి ఎవ్వరూ ఎంక్వైరీ చేయకూడదని మరో స్కెచ్ వేశాడు. భార్య మిస్సయిందని బంధువులకు కట్టుకథలు చెప్పాడు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. కాగా.. మూసీలో 10 కిలోమీటర్ల వరకు వెతికిన మృతురాలి శరీర భాగాలు లభించలేదని.. ఇంకా వెతుకుతున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ప్రస్తుతం గాంధీ మార్చురీలోనే మృతురాలి మొండెం ఉంది.. మృతురాలి శరీర భాగాలు ఏమై ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.స్వాతి హత్యతో వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడలో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. మహేందర్ రెడ్డి తీరుపై ఆగ్రహంతో ఉన్నారు గ్రామస్థులు.. దీంతో మహేందర్ కుటుంబసభ్యులు ఊరు వదిలి వెళ్లిపోయారు. మృతురాలి మొండెం భాగాన్ని పోలీసు అధికారులు ఇవాళ కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.. అనంతరం కామారెడ్డి గూడకు స్వాతి మొండెం తరలిస్తారు. ఈ నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# మాజీ ఉపరాష్ట్రపతి ధన్ కర్ హౌస్ అరెస్ట్ ? అమిత్ షా రియాక్షన్ ఇదే..!



అమరావతి : అనూహ్య పరిణామాల మధ్య అనారోగ్య కారణాలు చూపుతూ హఠాత్తుగా ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న జగ్ దీప్ ధన్ కర్ ఆ తర్వాత ఏం చేస్తున్నారనే చర్చ కొన్నిరోజులుగా జరుగుతోంది. ఓవైపు కొత్త ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు ఎన్డీయే, ఇండియా కూటమి పక్షాలు ముమ్మర కసరత్తు చేస్తున్న నేపథ్యంలో మాజీ ఉపరాష్ట్రపతి ధన్ కర్ ను హౌస్ అరెస్టు చేశారన్న మరో చర్చ కూడా సాగుతోంది. దీనిపై ఇప్పటివరకూ కేంద్రం స్పందించకపోవడంతో ఊహాగానాలు కాస్తా నిజమనే అనిపించాయి.ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. జగ్ దీప్ ధన్ కర్ ను ఉపరాష్ట్రపతి పదవి నుంచి బలవంతంగా దింపేశారన్న విమర్శల్ని కేంద్రంలో బీజేపీ ఎదుర్కొంటున్న వేళ అమిత్ షా ఆయన హౌస్ అరెస్టు ప్రచారంపై స్పందించారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ జగ్ దీప్ ధన్ కర్ అరెస్టుపై విపక్షాలు చేస్తున్న ప్రచారంపై అమిత్ షా మండిపడ్డారు. ధన్ కర్ రాజీనామాపై ఊహాగానాలు చేస్తే చర్యలు తప్పవనే హెచ్చరికలు కూడా పంపారు.నిజం, అబద్ధాల గురించి మీరు చెప్పే వివరణ ప్రతిపక్షం చెప్పే దాని ఆధారంగా ఉన్నట్లు అనిపిస్తుందంటూ ఏఎన్ఐ వార్తా సంస్థ ప్రశ్నకు సమాధానంగా అమిత్ షా వ్యాఖ్యానించారు. మనం వీటన్నిటి గురించి గొడవ చేయకూడదన్నారు. ధన్ కర్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని, రాజ్యాంగం ప్రకారం తన విధులను నిర్వర్తించారని ఆయన గుర్తుచేశారు. వ్యక్తిగత ఆరోగ్య కారణాల వల్ల ఆయన రాజీనామా చేశారన్నారు. ఈ విషయంపై పెద్దగా ఆలోచించకూడదన్నారు.%ధన్ కర్ ను ప్రభుత్వం మౌనంగా ఉంచిందని పేర్కొంటూ ప్రతిపక్ష నాయకులు ఆకస్మిక రాజీనామా గురించి ప్రశ్నలు లేవనెత్తిన నేపథ్యంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా ధన్ కర్ గృహ నిర్బంధంలో ఉన్నారన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. మాజీ ఉపాధ్యక్షుడి రాజీనామాపై గొడవ చేయవద్దని అమిత్ షా హెచ్చరికలు జారీ చేశారు. దీనిపై విపక్ష ఇండియా కూటమి నేతలు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కౌన్సెలింగ్‌లో కొత్త రూల్.. ఇకపై ఆ ఛాన్స్ లేదంటూ ప్రకటన!



అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ డిగ్రీ ప్రవేశాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఏడాది డిగ్రీ కౌన్సెలింగ్‌లో కాలేజీల లాగిన్ నుంచి కూడా వెబ్ ఐచ్ఛికాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాట్లు ఉన్నత విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. లేదంటే కళాశాలల నుంచి కూడా ఆకోర్సుల ఎంపికకు వెబ్‌ఐచ్ఛికాలు నమోదు చేసుకోవడానికి అవకాశం లభించినట్లైంది. అయితే కాలేజీల లాగిన్ నుంచి నేరుగా వెబ్ ఐచ్ఛికాలు నమోదు చేస్తే మాత్రం మార్పులకు అవకాశం ఉండదని స్పష్టం చేసింది.

**వెబ్ ఐచ్ఛికాల విషయాలో విద్యార్ధులకు ముఖ్య సూచనలు..**

డిగ్రీ ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్ధులు దరఖాస్తు సమయంలో మొదట ఒక కాలేజీ నుంచి నచ్చిన కోర్సును ఎంపిక చేసుకొని, ఆ తర్వాత మరో కాలేజీకి వెళ్లి వెబ్ ఐచ్ఛికం పెడితే రెండోసారి పెట్టిన కాలేజీకి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. అంటే చివరిగా ఏ కాలేజీ నుంచి ఐచ్ఛికం పెడితే దానినే పరిగణనలోకి తీసుకుంటారన్నమాట.

అదే విద్యార్థి ఆన్‌లైన్‌లో నేరుగా వెబ్ ఐచ్ఛికాలు నమోదు చేసుకుంటే మాత్రం.. ఆ తర్వాత నచ్చిన కాలేజీకి వెళ్లి వెబ్ ఐచ్ఛికాలు పెడితే ఆ కాలేజీ నుంచి పెట్టిన వాటికే తొలి ప్రాధాన్యం ఇస్తారు.

విద్యార్థి మొదట ఓ కాలేజీ నుంచి కోర్సులు ఎంపిక చేసుకొని, ఆ తర్వాత ఆన్‌లైన్‌లో వ్యక్తిగతంగా ఐచ్ఛికాలు పెట్టుకుని, అనంతరం మరో కాలేజీకి వెళ్లి మళ్లీ ఐచ్ఛికాలు పెట్టుకుంటే.. చివరి సారిగా ఏ కాలేజీ నుంచి వెబ్ ఐచ్ఛికాలు పెడతారో.. దానికే ప్రాధాన్యం ఇస్తారు.

**హైదరాబాద్ జేఎన్‌టీయూలో మిగిలిన సీట్ల భర్తీ రేపే స్పాట్ ప్రవేశాలు**

జేఎన్‌టీయూహెచ్ అనుబంధ కాలేజీల్లో మిగిలిపోయిన ఇంజినీరింగ్ సీట్లకు గస్టు 26 నుంచి స్పాట్ ప్రవేశాలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. వర్సిటీ క్యాంపస్‌తో సహా మొత్తం 8 కళాశాలల్లో 978 సీట్లు మిగిలిపోయినట్లు డైరెక్టర్ బి బాలునాయక్ తెలిపారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో 23 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో అత్యధికంగా 13 సీట్లు మిగిలిపోయాయి. ఆయా కాలేజీల్లో సీట్ల భర్తీకి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

# భారీగా పతనమైన ఉల్లి ధరలు.. రైతు కంట కన్నీరు! ఆదుకోవాలంటూ విన్నపాలు

కర్నూలు, ఆగస్ట్ 25: రాష్ట్ర వ్యవసాయ రంగంలో కష్టాలన్నీ ఉల్లి రైతులవే అన్నట్లు తయారైంది ప్రస్తుత పరిస్థితి. కష్టపడి పండించడం ఒక ఎత్తు, దాన్ని మార్కెట్‌కు పోయి అమ్ముకోవడం మరో ఎత్తు అన్నట్లుగా ఉంది. మొన్నటి వరకు అధిక ధరలతో ప్రజలకు కన్నీరు తెప్పించిన ఉల్లి.. ఇప్పుడు అమ్ముకునేందుకు రైతును ఏడిపిస్తోంది. ఉల్లి ధర హఠాత్తుగా పడిపోవడంతో ఉల్లి రైతులు లబోదిబోమంటున్నారు.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల పరిధిలో చాలా మంది రైతులు ఉల్లిని సాగు చేశారు. గత కొన్ని రోజులుగా అధిక ధర పలకడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. ఇంతలోపే హఠాత్తుగా ఉల్లి ధర ఒక్కసారి పాతాళానికి పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టపాశం గ్రామంలో ఉన్న రైతులు శ్రీనివాసులు, గోపాల్, సుంకన్న, రైతులు సుమారు ఎకరాకు 70 వేలు పెట్టుబడి పెట్టి ఉల్లి సాగు చేస్తే,




ఎకరాకు 25 క్వింటాలు దిగుబడి వచ్చిందన్నారు. ఉల్లిని అమ్మడానికి వెళితే ధర రూ.500 కూడా లేదని, కనీసం రూ.20 వేలు కూడా రావాడం లేదని ఉల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉల్లికి కుళ్లిపోయే గుణం ఎక్కువ. ఎప్పటికప్పుడు గ్రేడింగ్ చేయాలి. అలా చేస్తేనే వ్యాపారులు కొనుగోలు చేస్తారు. గ్రేడింగ్ చేయించుకోవడానికి అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందోని, రోజువారీ వ్యాపారాలు జరగకపోవడంతో తరుగు పేరుతో 5 నుంచి 10 క్వింటాళ్ల సరుకు పారబోయాల్సి వస్తోందన్నారు. గ్రేడింగ్ చేసినందుకు కూలీలకు అదనంగా డబ్బులు చెల్లించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు రోజులైనా ఉల్లి కొనుగోళ్లు జరగకపోవటంతో మార్కెట్‌లో పడిగాపులు కాయడంతోపాటు భోజనాలకు అదనపు ఖర్చులు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఉల్లి కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. లేకపోతే తాము అప్పుల పాలవుతామని రైతులు వాపోయారు.

# జగన్ నేరుగా తొలి ధర్నా

## ఇక జనంలోకి, ముహూర్తం ఫిక్స్..!



అమరావతి :ఏపీ రాజకీయాలు ఆసక్తి కరగా మారుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం వర్సస్ వైసీపీ అన్నట్లు గా రాజకీయం మారింది. ఇదే సమయంలో కేంద్రంలో ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థికి జగన్ మద్దతు ప్రకటించారు. బీజేపీ అగ్రనేత రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి మద్దతు కోరారు. ఇక.. మాజీ సీఎం జగన్ ప్రజల్లోకి వచ్చేందుకు ముహూర్తం దాదాపు ఖరారైంది. అదే విధంగా 2024 ఎన్నికల తరువాత కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ధర్నాలో తొలి సారి జగన్ పాల్గొననున్నారు. ఈ మేరకు తాజాగా నిర్ణయం తీసుకున్నారు.మాజీ సీఎం జగన్ రూటు మార్చారు. ఇక ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాది సమయం ఇవ్వాలని తొలుత భావించారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవ్వటంతో ఇక ప్రజా సమస్యల పైన పూర్తి స్థాయిలో నిరసనలకు సిద్దమవుతున్నారు. వైసీపీ ఫీజులు, వ్యవసాయం, కరెంట్ బిల్లలు పైన నిరసనలు చేసింది. అయితే.. వీటిల్లో జగన్ పాల్గొన లేదు. ఇప్పుడు పెన్షన్ల కోత వ్యవహారం పైన జగన్ పూర్తి సమాచారం సేకరిస్తున్నారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి అనర్హులైన దివ్యాంగుల పెన్షన్లకు కోత పెట్టేలా నిర్ణయాలు జరుగుతున్నాయి. అయితే, పెన్షన్ల అంశం పైన వైసీపీ పోరుబాట చేపట్టాలని డిసైడ్ అయింది.అందులో భాగంగా పెన్షన్ల పైన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని భావిస్తున్నారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ మేరకు ముహూర్తం ఖరారు చేయనున్నారు. కర్నూలు లేదా రాజమండ్రి కేంద్రంగా జరిగే ధర్నాలో జగన్ పాల్గొంటారని పార్టీ నేతల సమాచారం. ఇదే సమయంలో జగన్ జిల్లాల పర్యటనల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దసరా ముగిసిన వెంటనే జగన్ జిల్లా యాత్రలు ప్రారంభించేలా షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. తొలుత శ్రీకాకుళం జిల్లా నుంచి జగన్ జిల్లా పర్యటనలు ప్రారంభం కానున్నాయి. ప్రతీ జిల్లాలో రెండు రోజులు జగన్ పర్యటన కొనసాగేలా షెడ్యూల్ సిద్దం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో నియోజ వకర్గాల వారీగా సమావేశాలు నిర్వహించనున్నారు.పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా అందరితోనూ సమావేశాలు నిర్వహించనున్నారు. జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు.. పార్టీ బాధ్యతల పైన దిశా నిర్దేశం చేయనున్నారు. డిసెంబర్ వరకు జిల్లా పర్యటనలు ఉంటాయని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికే 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర ఉంటుందని జగన్ స్పష్టం చేసారు. ముందుగా నియోజకవర్గాల వారీగా నేతలు – కేడర్ తో సమావేశాల ద్వారా పార్టీలో తిరిగి జోష్ తేవాలని జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి ఈ రోజు లేదా రేపు అధికారికంగా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.


# బహిరంగ క్షమాపణలు చెప్పండి! కమెడియన్లకు సుప్రీం కోర్టు ఆదేశం

వికలాంగులను లక్ష్యంగా చేసుకుని "సున్నితత్వం లేని జోకులు" వేస్తూ హాస్యం చేసినందుకు సోమవారం సుప్రీంకోర్టు హాస్యనటులపై తీవ్రంగా మండిపడింది. వారి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని, వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశించింది. వికలాంగుల హక్కుల సంస్థ అయిన %వాహీూ% క్యూర్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్య బాగ్చీల ధర్మాసనం విచారిస్తూ ఈ ఈ ఆదేశాలు ఇచ్చారు. హాస్యనటులు సమయ్ రైనా, విపున్ గోయల్, బల్రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలి ఠక్కర్, నిశాంత్ జగదీష్ తన్వర్ తమ స్టాండ్-అప్ కంటెంట్‌లో వికలాంగులను ఎగతాళి చేశారని పిటిషన్‌లో ఆరోపించారు."మీరు కోర్టు ముందు క్షమాపణలు చెప్పారు, మీ సోషల్ మీడియా ముందు కూడా అదే చెప్పండి" అని న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం హాస్యనటులను ఆదేశించింది. జరిమానా లేదా ఖర్చుల ప్రశ్నను తరువాత నిర్ణయిస్తామని ధర్మాసనం తెలిపింది. జీవితంలో హాస్యం ఒక ముఖ్యమైన భాగమే అయినప్పటికీ, ఇతరులతో నవ్వడానికి, వారిని చూసి నవ్వడానికి మధ్య స్పష్టమైన రేఖ ఉందని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి నొక్కి చెప్పారు, అది అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు సహించలేమంటూ మండిపడ్డారు. నేడు చాలా మంది ప్రభావశీలులు ప్రసంగాన్ని "వాణిజ్యీకరించడం" చేస్తున్నారని, దానిని వినోదం కోసం మాత్రమే కాకుండా లాభం కోసం కూడా ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.



# ఖాతాదారులకు అలర్ట్.. బ్యాంకు బంగారం ప్రైవేట్ సంస్థల్లో తాకట్టు.. మీకు ఇక్కడ ఖాతా ఉందా..?

హైదరాబాద్: ఒక అకడమిక్ ఇయర్ పూర్తి చేసి సర్టిఫికేట్ పొందేందుకు ఎంత కష్టపడి చదవాలో మనందరికీ తెలుసు. అదే ప్రభుత్వ ఉద్యోగం విషయానికి వస్తే.. దానికి మరింత శ్రమ, పట్టుదల, త్యాగం అవసరం. పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడినప్పుడే అలాంటి ఉద్యోగం లభిస్తుంది. అలాంటి కృషి చేసి ఒక వ్యక్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%వాదీ×%) లో ఉద్యోగం పొందాడు. కానీ ఆ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది పోయి, అతడికి దురాలోచన పట్టింది. మోసపూరిత మార్గంలో నడిచాడు. పది నెలల్లోనే రూ.13.71 కోట్లు అక్రమంగా దోచుకుని పరారయ్యాడు. దీనికి సంబంధించి పూర్తి వివరాలిలా..%ఆదిలాబాద్ జిల్లా, చెన్నూరులోని ఎస్బీఐ బ్యాంకులో జరిగిన ఒక భారీ మోసం వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ క్యాషియర్ నరిగె రవీందర్, కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం, నగదును మాయం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బ్యాంక్ అధికారులు జరిపిన ఆడిటింగ్‌లో ఈ బాగోతం బట్టబయలవడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఆడిటింగ్ ప్రారంభం కాగానే రవీందర్ విధులకు రాకపోవడంతో.. అతడే ఈ నేరానికి పాల్పడ్డాడని అధికారులు గుర్తించారు. ఈ స్కామ్‌లో రూ. 13.71 కోట్ల విలువైన బంగారం, నగదు




మాయమైనట్లు తేలింది. ఇందులో రూ. 1.10 కోట్ల నగదు, 20.496 కిలోల బంగారంతో పాటు, కస్టమర్ల 402 మంది బంగారాన్ని మాయం చేశాడని నివేదికలు చెబుతున్నాయి.బాసర ట్రిపుల్ ఐటీలో విద్యనభ్యసించిన రవీందర్.. 2017లో ఎస్బీఐ క్యాషియర్‌గా చేరాడు. అయితే.. అతడికి ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌ల వ్యసనం పట్టుకోవడంతో భారీగా డబ్బులు కోల్పోయాడని తెలుస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయి, చివరికి తను పనిచేస్తున్న బ్యాంకునే దోచుకోవడానికి సిద్ధపడ్డాడు.కస్టమర్ల బంగారాన్ని వివిధ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలలో తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నాడని సమాచారం. ఈ మోసానికి అతని కుటుంబ సభ్యులు, బంధువులు కూడా సహకరించినట్లు అధికారులు గుర్తించారు. కేసులో రవీందర్ భార్య, వదినతో సహా మొత్తం పది మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇంత పెద్ద మోసం ఒకే వ్యక్తి చేయడం సాధ్యమేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది అక్టోబరు నుంచి బంగారం, నగదు మాయమవుతున్నా.. బ్యాంక్ మేనేజర్ లేదా ఇతర సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్వార్టర్లీ ఆడిటింగ్లో కూడా ఈ స్కామ్‌ను ఎందుకు గుర్తించలేదనే విషయంపై అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. ఇది అధికారుల నిర్లక్ష్యం లేదా వారి ప్రమేయం ఉందా అనే అనుమానాలను రేకెత్తిస్తోంది. అయితే.. ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రితేశ్ కుమార్ గుప్తా కస్టమర్లు భయపడవద్దని, దొంగిలించిన బంగారాన్ని, డబ్బును తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసులు ప్రత్యేక బృందాలతో రవీందర్ కోసం గాలిస్తున్నారు.

# Charting India's Road to Development by 2047

With strong fundamentals and rising exports, Indian story is going strong though it needs to address issues of reforms, inclusivity and consensus The world may be in turmoil with several conflicts disrupting supply chains and schism between the developed and developing nations widening but Indian growth remains steadfast, isolated from these global headwind. It is not only maintaining its momentum but also helping other nations to follow suit. Prime Minister Narendra Modi's recent declaration that India is poised to become the world's third-largest economy and is firmly on track to achieving developed nation status by 2047 reflects both optimism and determination of a nation in transition. He invoked the mantra of "Reform, Perform, Transform," underlining that India is not just going strong but can also uplift other economies from their sluggish cycles. His assertion are not rhetoric but based on hard facts as India outperforms most major economies.The country's macroeconomic outlook provides ample support for this confidence. Inflation is under relative control, banks are strong, the fiscal deficit is projected to narrow to 4.4 per cent, and foreign exchange reserves remain healthy. Domestic investors are showing unprecedented faith in India's future course. Manufacturing and exports are picking up momentum — automobile exports, for instance, have more than doubled since 2014, while India is expanding its reach by exporting locomotives, metro coaches, and soon electric vehicles to nearly a hundred countries.But ambition alone is not enough to transform India into a developed nation by 2047. Sustaining high growth will demand persistent reforms and a business environment that is predictable, efficient, and globally competitive.The strength of a nation also lies in its people, and India's demographic advantage will translate into a dividend only if its youth are empowered through education and skill-building else it can lead to widespread unemployment and unrest. Ensuring vocational training and improving public health systems must therefore form the core of development strategy. Infrastructure, too, will be decisive. Faster urbanisation, more efficient logistics, and greener energy systems are indispensable for sustaining momentum.Modi's repeated emphasis on speed, scale, and scope underscores the urgent need for capacity building. Challenges remain formidable. Informal employment continues to dominate the labour market, income inequality persists, and regional growth is uneven. Policy unpredictability, bureaucratic hurdles, and political disruptions risk undermining investor confidence despite the rhetoric of reform. Ultimately, achieving developed nation status by 2047 requires more than strong GDP growth. It demands a model of development that raises living standards, ensures social mobility, and delivers opportunities across all sections of society. The challenge is to steer with vision, resilience, and endurance so that by 2047, the dream of a truly developed India is achieved.

# Israel's search for legitimacy amid mounting pressure

From the echoes of its precarious birth under invasion to the present challenges of battlefield intensity, international scrutiny, and internal dissent, Israel's struggle is no longer confined to securing territory. It is about safeguarding its identity and ensuring that survival is matched by legitimacy on the world stage In the long arc of Israel's statehood, August 2025 stands as another crucible. The war in Gaza, once framed as an act of necessity, has hardened into a complex mix of battlefield intensity, democratic contestation, and external scrutiny. Beneath the artillery fire and diplomatic exchanges, Israel is grappling with a question less visible but more profound: the legitimacy of its very right to exist. Israel's history provides a lens to understand the current moment.In 1948, independence was declared in Tel Aviv under the looming threat of regional invasion. The new state, still absorbing refugees and lacking resources, was forced to defend its very right to exist against multiple Arab armies. The paradox of that moment remains instructive: a society fragile in numbers and means nevertheless prevailed militarily while simultaneously entrenching parliamentary institutions. For Palestinians, 1948 was remembered as rupture, displacement, and loss. Yet for Israel, it was the founding crucible of resilience — a demonstration that sovereignty would rest not merely on battlefield strength but also on building a functioning democratic polity.Caroline Glick has argued that Israel's founding experience continues to shape its approach today, linking its right to self-defense with its very existence. Einat Wilf emphasises that the conflict goes beyond borders, touching on the question of accepting Jewish sovereignty. Tzipi Livni notes that legitimacy relies not only on military strength but also on maintaining democratic institutions, even under severe threats. These perspectives illustrate how the challenges faced in 1948 still influence Israel's present situation. On the southern front, the Israel Defense Forces' advances into Rafah and Khan Yunis have unfolded with military precision. Yet every operation now takes place under real-time international observation. Each strike resonates beyond its immediate target; every civilian death becomes part of a wider narrative. The costs of war are measured not only in territory or security but also in reputation. Glick has long warned that Israel's most acute struggle is not only with rockets or missiles but with the erosion of its legitimacy in international law. "Once you accept the premise that self-defense is illegitimate," she has observed, "you've accepted the premise that the state itself is illegitimate." Her words frame Jerusalem's refusal to embrace international frameworks that appear to condition Israel's security on moral approval. For Glick, the core struggle is not in Gaza or Lebanon but in the perception of Israel's sovereignty itself. At home, the endurance of Israel's institutions remains both its strongest assurance and its most fragile asset. Livni, one of the country's most respected voices on democracy and governance, has cautioned against bending democratic norms under the stress of conflict: "The majority cannot decide tomorrow that there will be elections every ten years… there are limits." Her reminder is clear: democratic resilience cannot be suspended even under existential threat. Weakening courts, freedoms, or accountability would concede more than any military reversal could impose. The tension between survival and democratic fidelity is visible not only in parliamentary debates but also in Israel's public squares. In Tel Aviv, dissent remains visible — from protests over hostages to demonstrations against judicial reform. Even as Israel's internal foundations are tested, its regional environment is shifting rapidly. Washington remains its indispensable ally, but US patience has been stretched under the weight of humanitarian alarms and mounting domestic political pressures. Republicans have rallied behind Israel with unqualified backing, while Democrats navigate a more complex landscape — balancing traditional support with rising progressive dissent. American Jewish communities reflect these divisions, with synagogues, civic forums, and university campuses becoming stages for fierce debates on the meaning of solidarity. For Israel, accustomed for decades to bipartisan reassurance, US domestic politics now shape the predictability of its most vital alliance.Policy choices within Israel sharpen the question of permanence. Finance Minister Bezalel Smotrich's push to advance settlement construction in the E1 corridor east of Jerusalem — more than 3,000 units designed, in his words, to "bury the idea of a Palestinian state" — exemplifies this fault line. For supporters, such measures are an assertion of strategic clarity in the absence of a viable peace partner.




For critics abroad, they risk deepening Israel's isolation. Yet, as Einat Wilf has often emphasised, the core of the conflict is not geographical but existential. "For the Jews," she has explained, "the essential point is the creation of a sovereign Jewish state. For the Arabs, it is to resist to the last the very existence of Jewish sovereignty." In this analysis, territorial compromises alone cannot end the war; recognition remains the missing piece. The consequences of prolonged conflict are also playing out in Israel's institutions of governance. The resignation of centrist figures from the emergency war cabinet has narrowed the Government's margin for error. Victory in Gaza, should it be secured, cannot be considered separately from the preservation of Israel's democratic core. Governance and strategy, in this crucible, are inseparable: one cannot endure without the other.Economic strain compounds the challenge. Israel's technology sector has long been its strategic engine, a source of global prestige and internal cohesion. Yet mobilisation costs, expanded war budgets, and uncertainty about post-war security have weighed on public finances. The shekel has wavered, and investment flows have slowed.The economic question is not merely material but social: cohesion itself is tested when prosperity is fragile. Here too, the state's resilience lies as much in maintaining confidence in its institutions as in securing its borders. History offers precedents of endurance. Israel has faced existential wars before — 1948, 1967, 1973 — and emerged intact. But this juncture is distinctive because multiple pressures converge simultaneously.Diplomatic patience is narrowing, internal protests are sharpening, economic strain is visible, and the global narrative is more contested than at any point since the Second Intifada. What marks the present is not the intensity of one front but the acceleration of all. These voices highlight the stakes Israel faces. Some stress that challenging its right to self-defense is, in effect, questioning its very existence. Others note that military success alone cannot secure legitimacy without upholding democratic norms. A further perspective sees the conflict as fundamentally ideological, explaining why no territorial settlement has brought lasting peace. Taken together, these ideas underline the key challenges for Israel: defending sovereignty, maintaining democratic norms, managing internal dissent, and affirming national identity. They offer a guide for navigating the pressures of war, diplomacy, and public opinion. The humanitarian dimension of the war, particularly in Gaza, cannot be bracketed out. It is not simply a moral consideration but a strategic reality that shapes Israel's ability to maintain international alliances and legitimacy. Yet framing this challenge as one imposed from outside misreads its nature.For Israel, the humanitarian aspect of conflict is part of the strategic environment in which sovereignty itself must be secured. Recognition of that reality is not a concession but a calculation: legitimacy abroad influences the freedom to defend at home. Nina Slama, an expert on Israel's political culture and India–Israel relations, says the conflict highlights both Israel's anxieties and its regional resilience. She notes that while October 7 exposed security vulnerabilities, the war has not broken Israel's pragmatic partnerships with Arab states seeking stability. Slama sees a similar trend in Israel's ties with India, where defence and technology links have grown through shared security concerns.At the same time, New Delhi emphasises restraint and dialogue, mindful of its historical solidarity with Palestine. For Israel, India represents an ally that strengthens resilience while reminding it that legitimacy depends on balancing force with responsibility. While the Iron Dome protects Israel on the battlefield, thinkers and analysts emphasise that sustaining the state also requires balancing security with democratic values, internal cohesion, and principled governance.Israel today stands on the brink but remains unbowed. Its challenge is not only to endure but to emerge from this passage with its institutions, cohesion, and narrative intact. Listening to the insights of its thinkers can help guide its path.That measure — survival with legitimacy — will define whether this moment becomes another chapter in resilience or a turning point of deeper consequence.

# ADR Report: Who Is Richest CM? Who Has Most Cases?

The audit report regarding the chief ministers of the Indian states has presented a new list of the richest chief minister and also the candidates with the highest number of criminal cases filed against them.When it comes to which of the richest chief minister is Andhra Pradesh, chief minister Chandra babu, who is on top of the list.According to the Association of Democratic Reforms (ADR) our Telugu states CMs are the richest. Andhra Pradesh CM Chandrababu Naidu is the richest CM in the country with assets worth of Rs 931 crore. Telangana CM Revanth Reddy stands 7th in the Richest CM list with assets of Rs 30 crore.The ADR report ranks current Chief Ministers' assets. KCR, as former CM of Telangana, isn't included. His last declared family assets (2023 elections) were around ?59 crore, per affidavits on MyNeta and election reports.Jagan Mohan Reddy isn't a current CM, so he's not in ADR's latest report on sitting chief ministers. His last declared family assets in the 2024 elections were around ?529 crore, per ADR data, less than Naidu's ?931 crore but still among India's wealthiest politici ans.Based on ADR's Dec 2024 report, linked to 2025 here's a tentative top 5 Indian CMs with declared criminal cases:

1. Revanth Reddy (Telangana): 89
2. MK Stalin (Tamil Nadu): 47
3. Chandrababu Naidu (Andhra Pradesh): 19
4. Siddaramaiah (Karnataka): 13
5. Hemant Soren (Jharkhand): 5

## Indians cheating on dating sites: Here is what numbers are saying?




As we had been reporting in the recent past, the dating culture is increasingly becoming evident in the Indian subcontinent, and we are hearing multiple cases of cheating and affairs. Here is allocate the current of numbers that are being displayed by leading dating sites and that paint a picture of what is happening. Gleeden, a dating app for married people looking for discreet relationships, has become very popular in India. The platform now has more than 3 million users, showing a 270% growth in 2024 alone.One of the most striking facts is the rise of women users. Their numbers increased by 128%, and today women make up 58% of Gleeden's members.Most users are between the ages of 30 and 45. Big cities lead the numbers: Bengaluru has 20%, followed by Mumbai (19%), Kolkata (18%), and Delhi (15%).However, Gleeden is also growing in smaller cities like Bhopal, Vadodara, and Kochi. Around 40% of users spend nearly 45 minutes a day on the app, which shows how active they are.According to Sybil Shiddell, Gleeden's India head, this trend reflects how many Indians want freedom of choice in relationships and a safe, private platform.Gleefen, launched in India in 2017, has built its image as a women-centric app where women can use it for free, while men pay. This model has helped create a respectful and balanced space. The company now aims to grow further and reach 5 million users in the near future.

## Will CBN Support INDIA Candidate? What's Happening?




It is already known that the NDA had announced CP Radhakrishnan as its candidate for the upcoming vice president election. And on the other hand INDIA Alliance has announced Sudershan Reddy as their candidate for the vice presidential election.And now, Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu has made a strong statement regarding the upcoming Vice President elections. He said that since the Telugu Desam Party is in alliance, there is no question of supporting any other candidate.According to him, the party has always valued ethics and credibility, principles that have been upheld consistently for over five decades by its leadership.Naidu expressed full support for CP Radhakrishnan, the Governor of Jharkhand, who is being projected as the ruling alliance's nominee.He described Radhakrishnan as the best candidate for the Vice President's post and appealed to all political groups to extend their support to him. The Chief Minister stressed that with the alliance holding a comfortable majority, there should be no doubt about securing victory in the elections.He further criticized the opposition, stating that their decision to put forward another candidate was purely a political strategy with no real purpose.He emphasized that such moves would not influence the outcome because the numbers are clearly in favor of the alliance. Naidu concluded by saying that the Vice President election should focus on merit and leadership qualities rather than unnecessary political rivalry.

# H1B Visa applicants: Be very careful!





The volume of the H1B visa applicants from India to the United States has been on a constant rise in the recent years, and this trend is not likely to slowdown in the near future either.A recent case highlights how a small mistake can cost someone their dream of working in the U.S. through the H-1B program. An applicant who had already won the H-1B lottery lost the chance because of an error made by the employer's legal team.While submitting the application, the lawyers included an extra check along with the documents. Because of this, USCIS returned the petition, calling it incomplete. By the time the corrected version was sent again, the filing deadline had already passed. As a result, the application was rejected outright, leaving the applicant with no chance to appeal.This shows how strict the U.S. immigration system is. Even small technical errors can end a case. Many others have also faced similar issues. For example, some workers were mistakenly filed under the wrong category, forcing them to leave the country. Others remain stuck under Section 221(g), waiting for extra checks.Experts say the only possible solutions are filing a motion to reopen or, in rare cases, going to federal court. This case is a reminder that accuracy in paperwork is as important as winning the H-1B lottery itself.

# Shocking Murder In Hyderabad: 10th Class Student Is Suspect?




It is already known that this of Hyderabad has become prone to multiple shocking attacks and here one such story involving a small girl who was allegedly killed by a class 10 student.A shocking murder case in Hyderabad's Kukatpally has been solved, bringing clarity to the tragic killing of 10-year-old Sahasra. On August 18, she was found dead in her home at Sangeet Nagar with multiple stab wounds.The post-mortem revea led 21 injuries including 14 on her neck and throat, and seven on her stomach confirming that she died due to heavy blood loss. Initial suspicions suggested that the attacker was someone familiar, as there were no signs of forced entry or theft.After an intense investigation, police arrested a 14-year-old boy from the neighboring building. The boy, a Class 10 student, admitted to the crime. According to police, he had entered the house to steal a cricket bat but was caught by Sahasra.Fearing exposure, he panicked and attacked her brutally with a knife. Investigators recovered key evidence, including a diary where he had written about his plans under the title "Mission Don," along with a letter describing his intentions. The boy is said to have been influenced by crime shows and online content.The case, which shocked the city, has now been officially cracked. Police confirmed that the minor is in custody, and further legal proceedings will follow under juvenile law.

# Megastar Chiru Donates 1 Cr To AP CMRF!



It is already known that Megastar Chiranjeevi celebrated his birthday on August 22, and mega fans across the globe, also had a great time indulging in the celebration activities. In this context, Chiranjeevi has now made a significant contribution for a social cause.The latest news is that Chiranjeevi has donated a sum of ?1,00,00,000 towards the Andhra Pradesh chief minister relief fund. This is going to play a crucial role in the enhancement of the CM relief fund and could directly help several families and individuals in the futureMegastar Chiranjeevi has once again shown his generosity by donating ?1 crore to the Andhra Pradesh Chief Minister's Relief Fund. He personally met Chief Minister N. Chandrababu Naidu in Hyderabad and handed over the cheque. This contribution comes at a crucial time, as the government is seeking support to strengthen relief measures for people in need.Chiranjeevi, apart from being one of India's biggest film icons, is also known for his philanthropic nature. Over the years, he has extended help during natural disasters, medical emergencies, and other humanitarian causes. His gesture not only provides financial aid but also inspires others in the film industry and society to come forward and contribute.Chief Minister Chandrababu Naidu appreciated the Megastar's noble initiative and thanked him for standing by the people of Andhra Pradesh. Chiranjeevi's donation is being widely lauded as an example of responsibility and compassion towards society.







# ఆ ఒప్పందం రద్దు: బీసీసీఐ



టీమిండియా జెర్సీ స్పాన్సర్ డ్రీమ్ 11తో ఒప్పందాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) రద్దు చేసుకుంది. భారత ప్రభుత్వం కొత్తగా ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు తీసుకురావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో సంబంధాలు కొనసాగించబోమని బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా స్పష్టం చేశారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు రాకతో డ్రీమ్ 11 తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.జెర్సీ స్పాన్సర్‌గా కొనసాగలేమని ఇప్పటికే బీసీసీఐ డ్రీమ్ 11 సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ 2025 ముందే బీసీసీఐ.. డ్రీమ్ 11తో ఒప్పందాన్ని రద్దు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతుక్కునే పనిలో బీసీసీఐ పడింది. అందుకోసం త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది.టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా మూడేళ్ల కాలానికి బీసీసీఐతో డ్రీమ్ 11 రూ.358 కోట్ల ఒప్పందం కుదుర్చుకుంది. కానీ మధ్యలోనే ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చట్టపరమైన కారణాలతోనే స్పాన్సర్‌షిప్ డీల్‌ను రద్దు చేసుకోవడంతో బీసీసీఐ ఎలాంటి జరిమానా విధించలేదు. ఐపీఎల్‌లో కూడా పలు జట్లకు డ్రీమ్ 11 స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఆ ఒప్పందాలను కూడా రద్దు చేసుకోనుంది. డబ్బులు పెట్టి ఆడే ఆన్‌లైన్ గేమ్స్‌ను పూర్తిగా నిషేధించడం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ప్రధాన లక్ష్యం. తద్వారా ఆన్‌లైన్ గేమ్స్‌ను వ్యసనంగా మార్చుకోవడాన్ని తగ్గించడం, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలను నివారించి సమాజాన్ని రక్షించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఈ కొత్త చట్టం ప్రకారం ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం, ఫాంటసీ స్పోర్ట్స్, పోకర్, రమ్మీ వంటి అన్ని రకాల ఆటలపై పూర్తి నిషేధం అమలవుతుంది.చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు అమలు చేస్తారు. అక్రమ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్ నడిపేవారికి గరిష్ఠంగా మూడు ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. అక్రమ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్ గురించి ప్రకటనలు చేసేవారికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు ఫైన్ వేస్తారు.

**ఆర్థిక రంగంలోకి డ్రీమ్ 11**

కొత్త బిల్లు నేపథ్యంలో డ్రీమ్ 11 కీలక ప్రకటనను విడుదల చేసింది. డబ్బులు చెల్లించి ఆడే పోటీలన్నింటినీ నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఉచితంగా ఆడుకునే ఆన్‌లైన్ సోషల్ గేమ్‌లుగా వాటిని మార్చేశామని తెలిపింది. ఇన్నాళ్లు రూల్స్ ప్రకారమే పనిచేశామని, భారత ప్రభుత్వ చట్టాలను గౌరవిస్తామని స్పష్టం చేసింది. తమ ఇతర సంస్థలు ఫ్యాన్ కోడ్, డ్రీమ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ద్వారా క్రీడలతో అనుబంధాన్ని కొనసాగిస్తామని పేర్కొంది. డ్రీమ్ 11 మాతృ సంస్థ డ్రీమ్ స్పోర్ట్స్ ఆర్థిక సేవల రంగంలోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. ఇందు కోసం డ్రీమ్ మనీ యాప్‌ను తెచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. పసిడి కొనుగోలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలను డ్రీమ్ మనీ యాప్ అందివ్వనుంది.

# కొంపముంచిన కొత్త రూల్.. సిక్సర్‌గా మారిన స్టన్నింగ్ క్యాచ్!


ఆస్ట్రేలియా వర్సెస్ సౌతాఫ్రికా మూడో వన్డేలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా యంగ్ సెన్సేషన్ డెవాల్డ్ బ్రెవిస్ బౌండరీ లైన్‌పై కళ్లు చెదిరే ఫీల్డింగ్ విన్యాసం చేశాడు. కానీ కొత్త రూల్ కారణంగా అతని ప్రయత్నం వృథా అయ్యింది. ఆస్ట్రేలియా విధ్వంసకర ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ కొట్టిన భారీ షాట్‌ను బౌండరీ లైనప్‌పై డెవాల్డ్ బ్రెవిస్ అద్భుతంగా అడ్డుకున్నాడు. ప్రస్తుతం ఈ ఘటన నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది.ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సందర్భంగా వియాన్ మల్డర్ వేసిన 47వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ రెండో బంతిని కామెరూన్ గ్రీన్ లాంగాన్ దిశగా భారీ షాట్ ఆడాడు. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న బ్రెవిస్.. గాల్లోకి ఎగిరి బంతిని అందుకున్నాడు. ఈ క్రమంలో సమన్వయం కోల్పోయిన అతను బంతిని మళ్లీ గాల్లోకి ఎగిరేసాడు. కానీ అది బౌండరీ రోప్ బయటే గాల్లోకి లేవడంతో మరోసారి ఎగిరి బంతిని లోపలికి నెట్టేసాడు. పాత రూల్స్ ప్రకారం ఇది సిక్స్ కాదు. కానీ ఐసీసీ, ఎంసీసీ సవరించిన నయా రూల్స్ ప్రకారం ఇది క్లియర్ సిక్స్. ఈ ఘటన అభిమానులను గందరగోళానికి గురి చేసింది. నయా క్యాచ్ రూల్‌పై చర్చకు దారి తీసింది.బౌండరీ లైన్ దాటి గాల్లో బంతిని అందుకుంటే తిరిగి ఒకే ప్రయత్నంలో మైదానంలోకి విసరాలి. విసిరిన వెంటనే గ్రౌండ్‌లోకి వచ్చి క్యాచ్ అందుకోవాలి. లేకపోతే దాన్ని సిక్స్‌గా పరిగణిస్తారు. ఇక్క డెవాల్డ్ బ్రెవిస్ రెండు సార్లు గాల్లోకి ఎగరడంతో నయా రూల్ ప్రకారం సిక్సర్‌గా ఇచ్చారు.ఆస్ట్రేలియా టీ20 ఫ్రాంచైజీ టోర్నీ బిగ్ బాష్ లీగ్‌లో మైకేల్ నెసర్ అందుకున్న ఓ క్యాచ్ తీవ్ర వివాదాస్పదమైంది. బౌండరీ బయట మైకేల్ నెసర్.. రెండు సార్లు బంతిని తాకి క్యాచ్‌ను పూర్తి చేశాడు. పాత రూల్స్ ప్రకారం అది ఔట్ అయినా.. ఇక నుంచి అలాంటి క్యాచ్‌లు బౌండరీగా మారుతాయి. మైకేల్ నెసర్ అందుకున్న ఈ క్యాచ్‌పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అంటూ చాలా మంది అభిప్రాయపడ్డారు. దాంతో ఈ రూల్‌ను ఐసీసీ సవరించింది.

# ఎన్టీఆర్ కోసం పెద్ద స్కెచ్ వేసిన ప్రశాంత్ నీల్..!



వార్ 2 తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో జరుగుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. డ్రాగన్ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ అసలు సిసలు మాస్ ఏంటో చూపించబోతున్నాడట ప్రశాంత్ నీల్. ఐతే ఈ సినిమా కోసం ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్ వేశాడని తెలుస్తుంది.వార్ 2 తో ఎన్టీఆర్ హిందీ ఆడియన్స్ ని అలరించాడు. సో అక్కడ కూడా తన మార్కెట్ పెరిగినట్టే. అందుకే డ్రాగన్ ని డైరెక్ట్ హిందీ సినిమాలా తీసే ప్లాన్ లో ఉన్నారట. డ్రాగన్ లో ఒక ఇంపార్టెంట్ రోల్ ఉందట. ఆ రోల్ కి హిందీలో ఒక స్టార్ ని సెలెక్ట్ చేస్తున్నారట. ఐతే హిందీలో ఆ స్టార్ చేసే రోల్ ని సౌత్ వరకు మరో తమిళ స్టార్ ని తీసుకుంటున్నారట. అంటే బైలింగ్వల్ మూవీ లాగా ఒకే కథ ఒకే స్క్రీన్ ప్లే.. కానీ హిందీలో ఒకరు చేసే రోల్ ని సౌత్ లో మరో స్టార్ చేస్తారట.ఈ అటెంప్ట్ క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. ఇంతకీ ఎన్టీఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకునె ఆ స్టార్ ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఒకే సినిమాలో డబుల్ ధమాకా అన్నట్టుగా ఎన్టీఆర్ కోసం హిందీలో ఒకరు, తమిళ్ స్టార్ ఒకరు పనిచేయబోతున్నారు. ఈ స్కెచ్ చూస్తుంటేనే ప్రశాంత్ నీల్ ఈ మూవీని ఎలా ప్లాన్ చేస్తున్నారో అర్ధమవుతుంది. ఈ మూవీలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ నటిస్తుంది. సౌత్ లో ఆమె ఫాలోయింగ్ రోజు రోజుకి పెరుగుతుంది.ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమా అనగానే అంచనాలు భారీగా ఉన్నాయి. ఐతే ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ ఎన్ని అంచనాలతో వచ్చినా దానికి మించి సినిమా ఉంటుందని అంటున్నారు. ప్రశాంత్ నీల్ కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎక్స్ పెక్టేషన్స్ దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.దేవర 1, వార్ 2 ఈ రెండు సినిమాలతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసంతృప్తిగానే ఉన్నారు. అందుకే డ్రాగన్ మీదే వాళ్ల ఆశలు ఉన్నాయి. ప్రశాంత్ నీల్ సినిమాలో హీరోలు ఒక రేంజ్ లో మాసిజం చూపిస్తారు. మరి మాస్ కి కేరాఫ్ అడ్రస్ అయిన ఎన్టీఆర్ ని ఎలా చూపిస్తాడు అన్నది సూపర్ ఎగ్జైటింగ్ గా ఉంది.


# 'పరదా' అనుపమ.. మనసులు గెలుచుకుందిగా!



మాలీవుడ్ బ్యూటీ, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ కు టాలీవుడ్ లో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటి వివిధ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. కమర్షియల్ సినిమాల్లో సగటు హీరోయిన్ గా, పక్కింటి అమ్మాయిగా కనిపించి మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు పరదాతో సందడి చేస్తున్నారు.ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఆ సినిమాలో అనుపమ లీడ్ రోల్ లో కనిపించారు. సీనియర్ నటి సంగీత, మాలీవుడ్ నటి దర్శనతోపాటు రాగ్ మయూర్ కీలక పాత్రలు పోషించారు. రిలీజ్ కు ముందు ప్రమోషనల్ కంటెంట్ తో మంచి హైప్ అందుకున్న పరదా మూవీ.. రీసెంట్ గా ఆగస్టు 22వ తేదీన థియేటర్స్ లో విడుదలైంది.అయితే సినిమాకు ఆశించిన స్పందన రాలేదని చెప్పాలి. కథ కొత్తదే అయినా.. ఆసక్తికరంగా మలచడంలో మాత్రం విఫలమయ్యారు మేకర్స్. దీంతో పరదా మూవీ అనుకున్నంత రేంజ్ లో హిట్ అవ్వలేదు. తద్వారా అనుపమ ఖాతాలో హిట్ చేరలేదు. అయితేనేం ఆమె ఈ సినిమాకు గాను చేసిన కృషిని అంతా ఇప్పుడు ప్రశంసిస్తున్నారు.చెప్పాలంటే.. అనుపమ పరదా మూవీని ఓ రేంజ్ లో ప్రమోట్ చేశారు. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్ లో కనిపించారు. సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. కెరీర్ లో అత్యుత్తమ పాత్రలో కనిపించారు. డీ గ్లామర్ రోల్ చేసినా.. తన యాక్టింగ్ తో ఫిదా చేశారు. కథలో భావోద్వేగ భారాన్ని ఆమె నిజాయితీతో మోశారని చెప్పాలి.సుబ్బు పాత్రలో ఒదిగిపోయారు. అయితే నార్మల్ గా ప్రతి సినిమాలో కూడా తన కళ్లతోనే భావాలు పలికించే అమ్మడు.. పరదా మూవీలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటారు. కానీ తన బాడీ లాంగ్వేజ్ తో, డైలాగ్స్ తో మెప్పించారు. సన్నివేశాల్ని పండించే ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యారు.సినిమా స్టార్టింగ్ లో ఒకలా కనిపించే ఆమె పాత్ర, చివరకొచ్చేసరికి పూర్తిగా మారుతుంది. ఏదేమైనా కొన్ని సినిమాలు వాణిజ్యపరంగా విజయం సాధించవు. కానీ అవి చిరస్మరణీయమైన ప్రదర్శనలను ఇస్తాయి. ఇప్పుడు పరదా మూవీ విషయంలో అదే జరిగింది. బాక్సాఫీస్ వద్ద మూవీ విఫలమైనప్పటికీ అనుపమ నటన టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంది. మనసులు గెలుచుకుంది.

# రామ్ చరణ్ మూవీనే రిజెక్ట్ చేసిన తమ్ముడు బ్యూటీ.. బంగారం లాంటి ఛాన్స్ మిస్ చేసుకుందే!

సాధారణంగా ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు.. ఎలాంటి పాత్ర అయితే చేస్తారో.. ఆ తర్వాత సినిమాలలో కూడా దాదాపు అవే పాత్రలు లభిస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఇలా తప్పని పరిస్థితుల్లో ఒక పాత్ర చేసి.. ఆ తర్వాత ఎందుకు చేశాంరా అనే బాధపడే సెలబ్రిటీలు కూడా లేకపోలేదు.ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి ఏదో ఒక పాత్ర చేసి.. ఆ తర్వాత అలాంటి పాత్రలే వస్తుండడంతో రియలైజ్ అయ్యి.. ఇప్పుడు బంగారం లాంటి ఛాన్స్ లను మిస్



చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఏకంగా రాంచరణ్ తో నటించే అవకాశాన్ని చేజేతులారా కాదనుకుంది తమ్ముడు మూవీ నటి. మరి ఆమె ఎవరు? రామ్ చరణ్ మూవీను ఎందుకు రిజెక్ట్ చేసింది ? అది ఏ మూవీ? గతంలో ఆమె చేసిన పాత్రలేంటి? అనే విషయాలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి.ఆమె ఎవరో కాదు 33 ఏళ్ల మలయాళ నటి శ్వాసిక. ఇటీవల 'లబ్బర్ పందు' సినిమాలో హీరోయిన్ తల్లిగా నటించి అలరించింది. ఈ సినిమాతో తన అద్భుతమైన నటన కనబరిచి.. అందరి దృష్టిని ఆకర్షించిన ఈమెకు.. చాలామంది దర్శక నిర్మాతలు ఇలా మదర్ రోల్స్ ఆఫర్ చేస్తున్నారని.. తల్లిగా నటించే ఆసక్తి లేక ఇప్పుడు రాంచరణ్ పెద్ది సినిమాని కూడా రిజెక్ట్ చేశానని శ్వాసిక ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్వాసిక మాట్లాడుతూ.." నేను గతంలో తల్లి పాత్ర చేయడం వల్ల ఇప్పుడు ఏకంగా పెద్ది సినిమాలో కూడా హీరోకి తల్లిగా నటించే అవకాశం వచ్చింది. ఒకవేళ నేను ఈ సినిమాలో రామ్ చరణ్ కి తల్లిగా నటిస్తే.. నా కెరియర్ ఎలా ఉంటుందో నాకు తెలియదు.. కానీ అలాంటి రోల్స్ చేయాలని ప్రస్తుతం అనుకోవడం లేదు. ఒకవేళ భవిష్యత్తులో కూడా ఇలాంటి అవకాశమే వస్తే. మళ్ళీ ఆలోచిస్తాను" అంటూ తెలిపింది. మొత్తానికి అయితే మదర్ రోల్స్ ఇప్పుడు చేయడం ఇష్టం లేకే.. బంగారం లాంటి ఛాన్స్ మిస్ చేసుకుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.ఇక శ్వాసిక విషయానికి వస్తే.. ఈమె తెలుగు ప్రేక్షకులకు పరిచయస్తురాలే. ఇటీవల జూలైలో విడుదలైన నితిన్ 'తమ్ముడు' సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రతో అందరిని ఆకట్టుకుంది. ఇక హీరోయిన్ గా అవకాశాల కోసం ప్రయత్నం చేస్తున్న ఈమెకు.. ఇప్పుడు ఇలాంటి ఆఫర్లు లభిస్తుండడంతో వాటిని పక్కన పెడుతున్నట్లు సమాచారం.రామ్ చరణ్ పెద్ది సినిమా విషయానికి వస్తే.. ప్రముఖ డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో పెద్ది సినిమా చేస్తున్నారు. ఈయన గతంలో 'ఉప్పెన' సినిమా చేసి మొదటి సినిమాతోనే భారీ సక్సెస్ చవి చూసిన విషయం తెలిసిందే. క్రీడా నేపథ్య కథతో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది . రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే కన్నడ హీరో శివరాజ్ కుమార్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఆ రెండు చిత్రాలు ఇలా.. మరి రష్మిక గర్ల్ ఫ్రెండ్ ఎలా?

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్లు.. తెలుగులో ఆ జోనర్ లో రూపొందిన చిత్రాల్లో నటించారు. బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ కూడా అందుకున్నారు. అదే సమయంలో తమ చిత్రాలతో సినీ ప్రియులను ఓ రేంజ్ లో అలరించారు.కానీ రీసెంట్ గా రిలీజ్ అయిన రెండు లేడీ ఓరియెంటెడ్ మూవీ అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయాయి! స్టోరీ పరంగా ఓకే అయినా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టలేదు. దీంతో కమర్షియల్ హిట్స్ గా నిలవలేదు. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఆ విషయం వైరల్ గా మారింది. అనేక మంది నెటిజన్లు స్పందిస్తున్నారు.టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రీసెంట్ గా 8 వసంతాలు మూవీని రూపొందించింది. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన ఆ సినిమా జూన్ 20వ తేదీన విడుదలైంది. శేఖర్ కమ్ముల కుబేర మూవీతో పోటీ పడింది. రిలీజ్ కు ముందు నెలకొల్పిన అంచనాలను అందుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది.రీసెంట్ గా పరదా మూవీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ నటించిన ఆ సినిమాను ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించారు. సినిమా కంటెంట్ బాగుందని సినీ ప్రియులు చెబుతున్నా.. ఆడియన్స్ మాత్రం థియేటర్స్ కు వెళ్లినట్లు కనిపించడం లేదు. ఓపెనింగ్స్ బాగా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే అలా లేడీ ఓరియెంటెడ్ జోనర్ పై ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ తగ్గిందని చెప్పలేం. ఈ రోజుల్లో ప్రేక్షకులంతా స్టార్ క్యాస్టింగ్ ను పట్టించుకోవడం లేదు. బడ్జెట్ ను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. కేవలం తమను ఆకట్టుకునే అంశాలు ఉంటే కచ్చితంగా వెళ్తున్నారు. థియేటర్స్ లో సినిమాను ఫుల్ గా ఆదరిస్తున్నారు.అందుకే మేకర్స్ ఇంకాస్త ఫోకస్ పెడితే థియేటర్స్ లో సినిమాలు మంచి విజయం సాధించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ మూవీ గర్ల్ ఫ్రెండ్ పై అందరి ఫోకస్ పడింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ.. మరికొద్ది రోజుల్లో థియేటర్స్ లో రిలీజ్ కానుంది. కాబట్టి ఆ సినిమా లేడీ ఓరియెంటెడ్ జోనర్ లో పాత వైభవాన్ని తిరిగి తీసుకువస్తుందో లేదో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM